అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నిజామాబాద్-కామారెడ్డి
గురువారం 13 జులై 2023

రోడ్డుపై వెళ్తున్న కేజ్‌వీల్ ట్రాక్టర్ సీజ్

నవతెలంగాణ-ఎల్లారెడ్డి

ఎల్లారెడ్డి మండలంలోని మాచాపూర్ గ్రామంలో కేజ్ వీల్‌తో వెళ్తున్న ట్రాక్టర్‌ను పోలీసులు పట్టుకొని సీజ్ చేసినట్లు ఎస్సై గణేష్ తెలిపారు. కేజీ వీల్తో ట్రాక్టర్ నడిపిన డ్రైవర్‌పై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. రోడ్లపైన కేజ్‌వీల్స్‌తో ట్రాక్టర్లను నడిపితే కేసులు నమోదు చేసి వాహనాలను సీజ్ చేస్తామని అన్నారు. రోడ్లపై కేజ్‌వీల్ ట్రాక్టర్లు తిరుగుతున్నట్లు కనిపిస్తే ప్రజలు, ప్రజాప్రతినిధులు పోలీసులకు సమాచారం అందించి సహకరించాలని ఎస్సై కోరారు.



పోలీసులు సీజ్ చేసిన కేజ్‌వీల్ ట్రాక్టర్

టీయూలో విజిలెన్స్ తనిఖీలు

నిధుల దుర్వినియోగంపై మూడో సారి విచారణ

నవతెలంగాణ-డిచ్‌పల్లి

తెలంగాణ యూనివర్సిటీలో విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు బుధవారం తనిఖీలు చేపట్టారు. పరిపాలన భవనంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ డాక్టర్ రవీందర్ గుప్తా హయంలో ఈసీ అనుమతి లేకుండా రిజిస్ట్రార్ గా లు కొనసాగిన ప్రొఫెసర్ కనకయ్య, ప్రొఫెసర్ విద్యావర్ధినితో పాటు మరో 8మంది అధ్యాపకులతో పాటు నాన్ టీచింగ్ సిబ్బందిని విచారించారు.

వివరాలు మెయిన్‌లో..



విచారిస్తున్న అధికారులు

రైతుబాగుంటేనే రాష్ట్రం, దేశం సుభిక్షం

- రైతు సంక్షేమమే దేశానికి శ్రీ రామరక్ష
- కాంగ్రెస్‌కు ఓటు వేస్తే పాతరోజులే..
- బీజేపీకి ఓటు వేస్తే మోటార్లకు మీటర్‌లు
- మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి

నవతెలంగాణ-వేల్పూర్/మోర్తాడ్/మెండోరా

రైతుల సంక్షేమమే దేశానికి శ్రీరామ రక్ష అని, రైతు బాగుంటేనే రాష్ట్రం, దేశం సుభిక్షంగా ఉంటుందని రాష్ట్ర రోడ్లు - భవనాల శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి అన్నారు. అందుకే తెలంగాణ ప్రభుత్వం ఎన్ని కష్టనష్టాలు ఎదురైనా అన్నదాతలకు ఆలంబనగా నిలుస్తోందని స్పష్టం చేశారు.

బాల్కొండ నియోజకవర్గంలోని వేల్పూర్ మండలం అంక్సాపూర్ వద్ద వరద కాలువ తూము నుండి ఊరచెరువు, ధర్మారెడ్డి చెరువు, బంజనికుంటలకు సాగు నీటిని అందించేందుకు రూ. 29.92 లక్షల వ్యయంతో నూతనంగా ఏర్పాటు చేసిన పైప్ లైన్, మోర్తాడ్ మండలం దోన్కల్ వద్ద వరద కాలువ నుండి రాజులు కుంట, పెద్ద చెరువు, మాల కుంట చెరువులకు వరద కాలువ తూము ద్వారా నీరందించేందుకు రూ. 33 లక్షల వ్యయంతో నూతనంగా ఏర్పాటు చేసిన పైప్ లైన్లకు మంత్రి బుధవారం ప్రారంభోత్సవాలు చేశారు. తూముల ద్వారా చెరువుల్లో చేరేందుకు వడివడిగా పరుగులు తీస్తున్న కాళేశ్వరం జలాలకు రైతులతో కలిసి పూజలు చేశారు. అనంతరం మెండోరా మండలంలోని సావెల్, కోడిచర్ల, చాకిర్యాల్, దూదిగం, నడిమితండా గ్రామాల్లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు.



తూము వద్ద పూలు చల్లుతున్న మంత్రి వేముల

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, పోరాడి సాధించుకున్న తెలంగాణలో రైతు అన్నివిధాలా బాగుండాలనే తపనతో ముఖ్యమంత్రి కేసీఆర్ అనేక కార్యక్రమాలు అమలు చేస్తున్నారని వివరించారు. రాష్ట్రంలో అమలవుతున్న 24గంటల ఉచిత విద్యుత్, పంటల సాగుకు పెట్టుబడి, సాగునీటి వసతిని చూసి యావత్ దేశం అబ్బురపడుతోందని అన్నారు. 300 కిలోమీటర్ల దూరం నుండి ఎస్సారెస్పీ వరద కాలువ ద్వారా ఎగువకు కాళేశ్వరం జలాలు రావడం ఎంతో అపురూప ఘట్టమని హర్షాతిరేకాలు వ్యక్తం చేశారు. ఈ ప్రాంత రైతాంగానికి కాళేశ్వరం జలాలు అందించడంతో తన జన్మ సార్థకమైందని మంత్రి వేముల భావోద్వేగానికి లోనయ్యారు. దిగువ నుండి ఎగువకు వందల కిలోమీటర్ల దూరం నుండి నీళ్ళు ఎలా వస్తాయని అనేకమంది అనేకరకాలుగా అనుమా నాలు వెలిబుచ్చారని అన్నారు. అయితే రైతుల ప్రయోజనాలే పరమావధిగా ముఖ్యమంత్రి కేసీఆర్ ఎంతో పట్టుదలతో రివర్స్ పంపింగ్ పథకాన్ని పూర్తి చేయించి అసాధ్యాన్ని సుసాధ్యం చేసి చూపారని, రైతుల పట్ల తమ ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధికి ఇది నిదర్శనం అని అన్నారు.

కాంగ్రెస్‌కు ఓటు వేస్తే రైతుకు అరిగోసే

కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే కరెంట్ కష్టాలతో కూడిన పాత రోజులే పునరావృతం అవుతాయని మంత్రి వేముల అన్నారు. టిపిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి వ్యవసాయ రంగానికి మూడు గంటల కరెంటు సరిపోతుందని వ్యాఖ్యానించడమే ఇందుకు నిదర్శమని రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను మంత్రి ఉటంకించారు. మోడీ ఏమో.. రైతుల కరెంట్ మోటార్లకు మీటర్‌లు పెడతానని అంటున్నాడని తెలిపారు. రైతు సంక్షేమం కోసం కృషి చేస్తున్నా కేసీఆర్ కావాలా..? వీరు కావాలాఅని ప్రశ్నించారు.



కలెక్టరేట్ ఎదుట బైటాయించి నినాదాలు చేస్తున్న నాయకులు, కార్మికులు

ప్రభుత్వం స్పందించకుంటే సమ్మె ఉధృతం చేస్తాం..

- జిల్లా కలెక్టరేట్ ఎదుట తెలంగాణ మధ్యాహ్న భోజన కార్మికుల ధర్నా

నవతెలంగాణ-కంఠేశ్వర్

ప్రభుత్వం స్పందించకుంటే సమ్మె ఉధృతం చేస్తామని తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం కార్మికుల యూనియన్ సిఐటియు నాయకులు స్పష్టంచేశారు. రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా బుధవారం మధ్యాహ్న భోజన కార్మికులు చలో కలెక్టరేట్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ మేరకు బుధవారం కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించి ఏవో ప్రశాంత్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు రమేష్ బాబు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం బకాయిల ప్రభుత్వంగా తయారయిందని, విద్యా వైద్య రంగానికి కేటాయించాల్సిన బడ్జెట్‌ను సైతం, అరకొర నిధులు విడుదల చేస్తూ విద్యారంగాన్ని నిర్లక్ష్యం చేస్తున్నారని అన్నారు. పేద పిల్లలకు ప్రభుత్వ బడుల్లో మధ్యాహ్న భోజన కార్మికులు తమ సొంత పెట్టుబడితో వంట చేసి పెడుతున్నప్పటికీ వారికి చెల్లించాల్సిన బిల్లులు 9 నెలలుగా పెండింగ్లో ఉంచడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. మధ్యాహ్న భోజన కార్మికులు చేస్తున్న సమ్మె చట్టబద్ధమైనదని వారి సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి గారు ఇచ్చిన హామీ ప్రకారం 3000 రూపాయల గౌరవ వేతనాన్ని వెంటనే పెండింగ్ ఏరియర్స్ తో సహా చెల్లించాలని డిమాండ్ చేశారు. యూనియన్ (సిఐటియు) జిల్లా ప్రధాన కార్యదర్శి మల్యాల గోవర్ధన్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా మూడు రోజుల నుండి మధ్యాహ్న భోజన కార్మికులు టోకెన్ సమ్మెను నిర్వహిస్తున్నప్పటికీ ప్రభుత్వ వ్యవహారం దున్నపోతు మీద వాన పడ్డ చందంగా వ్యవహరించడం సిగ్గుచేటని విమర్శించారు. ప్రభుత్వం స్పందించకపోతే టోకెన్ సమ్మెను నిరవేధిక సమ్మెగా మారుస్తామని దీనికి ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా అధ్యక్షురాలు చామంతి లక్ష్మి, వర్కింగ్ ప్రెసిడెంట్ కొండగంగాధర్, నాయకులు సురేందర్ రెడ్డి, లక్ష్మి, పర్వవ్వ, సుజాత, స్వప్న, సుమలత, హరి శంకర్, శేఖర్, తారాచంద్, శిరీష , నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలు శోచనీయం

- ఎమ్మెల్యే హన్మంత్ షిండే



దిష్టిబొమ్మ దహనం చేసి ప్లకార్డులు ప్రదర్శిస్తున్న ఎమ్మెల్యే షిండే, నాయకులు

నవతెలంగాణ-పిట్లం

రాష్ట్ర పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు శోచనీయమని జుక్కల్ నియోజకవర్గ ఎమ్మెల్యే హన్మంత్ షిండే అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై ఎమ్మెల్యే ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో రైతులు బోరు బావుల కింద సాగుచేస్తున్న వ్యవసాయనికి గాను మూడు గంటల కరెంటు ఇస్తే సరిపోతుందని రాష్ట్ర పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ఇటీవల అమెరికాలో వ్యాఖ్యానించడం పట్ల నిరసిస్తూ రైతులతో కలిసి ధర్నా చేపట్టారు. తెలంగాణ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఆరు నెలలలోనే 24 గంటలకు కరెంటు ఉచితంగా ఇస్తున్నామన్నారు. కాంగ్రెస్ పార్టీ దేశ, రాష్ట్రంలో 50 సంవత్సరాలుగా పరిపాలించి 12 గంటల కరెంటు ఇచ్చిన పాపాన పోలేదన్నారు. తాము అధికారంలోకి వచ్చిన నాటినుండి 24 గంటల ఉన్నప్పటికీ ప్రభుత్వాన్ని, ముఖ్యమంత్రిని విమర్శించడం విడ్డూరమన్నారు. రానున్న ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం చెప్తారన్నారు. అంతరం రేవంత్ రెడ్డి చిత్రపటాన్ని దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, సర్పంచులు, ఎంపీటీసీలు, సింగిల్ విండో చైర్మన్లు, కార్యకర్తలు, శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.

కాంట్రాక్టు ప్రొఫెసర్లను క్రమబద్ధీకరించాలి

నవతెలంగాణ-భిక్కనూర్



మాట్లాడుతున్న నారాయణగుప్త

రాష్ట్రంలో పలు విశ్వవిద్యాలయాల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు ప్రొఫెసర్లను తక్షణమే క్రమబద్ధీకరించాలని రాష్ట్ర కాంట్రాక్ట్ ప్రొఫెసర్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు నారాయణ గుప్త డిమాండ్ చేశారు. బుధవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రంలోని 12 విశ్వవిద్యాలయాలలో కాంట్రాక్టు ప్రొఫెసర్లు పనిచేస్తున్నారని, ప్రభుత్వం జారీ చేసినా జీవో 16 ప్రకారం వెంటనే రెగ్యులరైజ్ చేయాలని తెలిపారు. ఉస్మానియా యూనివర్సిటీలో గల ఆర్ట్స్ కళాశాల వద్ద పెద్ద ఎత్తున మహా ధర్నా నిర్వహించడం జరుగుతుందని, సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని ఇందుకోసం కొంతమంది అధికారులు అడ్డుకట్టలు వేస్తున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో కాంట్రాక్టు ప్రొఫెసర్లు యాలాద్రి, నరసయ్య, రమాదేవి, సునీత, నిరంజన్, సరిత, శ్రీకాంత్, దిలీప్, శ్రీమాతా పాల్గొన్నారు.

చిత్తడిగా గాంధారి బస్టాండ్



చిత్తడిగా మారిన గాంధారి బస్టాండ్ లోపలికి వెళ్లే దారి

నవతెలంగాణ-గాంధారి

చిరు వర్షానికే గాంధారి ఆర్టీసీ బస్టాండ్ చిత్తడిగా మారింది. దీంతో బస్టాండ్ లోకి వెళ్లాలంటే మండల ప్రజలు జంకుతున్నారు. ఇదేం బస్టాండ్ రా బాబు అంటూ అధికారులపై ప్రజాప్రతినిధులు పై మండిపడుతున్నారు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు, అధికారులు తక్షణమే స్పందించి రోడ్డు మరమ్మతులు చెప్పట్టలని మండల ప్రజలు కోరుతున్నారు.

విద్యాసంస్థల బంద్ సక్సెస్

- ర్యాలీ చేపట్టిన వామపక్ష విద్యార్థి సంఘాల నాయకులు
- ఫీజుల నియంత్రణ చట్టాన్ని తీసుకొచ్చి, విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్



నిజామాబాద్‌లో నినాదాలు చేస్తున్న విద్యార్థి సంఘాల నాయకులు



కామారెడ్డిలో నినాదాలు చేస్తున్న నాయకులు, విద్యార్థులు

నవతెలంగాణ-విలేకరులబృందం

కొట్లాడి సాధించుకున్న తెలంగాణలో రాష్ట్రంలో కెసిఆర్ ప్రభుత్వం.. ప్రభుత్వ విద్య ప్రమాణాలను నిర్వీర్యం చేస్తూ, ప్రైవేటు, కార్పొరేట్ సంస్థలకు ఎర్ర తివాచి పరుస్తుందని విద్యార్థి సంఘాల నాయకులు విమర్శించారు. ఫీజుల నియంత్రణ చట్టాన్ని తీసుకొచ్చి, పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలు విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ వామపక్ష విద్యార్థి సంఘాల రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు తలపెట్టిన విద్యాసంస్థల బంద్ విజయవంతమైంది. ప్రయివేటు విద్యాసంస్థలు ముందుగానే సెలవులు ప్రకటించారు. బుధవారం విద్యార్థి సంఘాల నాయకులు బైక్ ర్యాలీ చేపట్టారు. తెరిచిఉన్న స్కూళ్లను మూసివేయించారు.

కామారెడ్డి(తాడ్వాయి) : కామారెడ్డి జిల్లా కేంద్రంలో విద్యాసంస్థల బంద్ విజయవంతమైంది. వామపక్ష విద్యార్థి సంఘాల నాయకులు ర్యాలీ చేపట్టారు. ప్రభుత్వ పాఠశాల, కళాశాలలో ఖాళీగా ఉన్న టీచింగ్, నాన్ టీచింగ్ పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్లో ఉన్నటువంటి ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్స్, మెస్, కాస్మోటిక్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు జి సురేష్, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు అరుణ్, బి.వి.ఎం రాష్ట్ర కార్యదర్శి విటల్ ,పి డి ఎస్ యు జిల్లా అధ్యక్షులు రవీందర్, ఏ ఐ ఎస్ ఎఫ్ జిల్లా కన్వీనర్ శివప్రసాద్, బి డి ఎస్ ఎఫ్ జిల్లా కార్యదర్శి నరేందర్ ,ఉపాధ్యక్షులు సురేష్, పి డి ఎస్ యు జిల్లా కార్యదర్శి అనిల్ ,ఉపాధ్యక్షులు ముఖేష్ ,కోశాధికారి శ్రీకాంత్ ,బి వి ఎమ్ జిల్లా నాయకులు అర్జున్ ,బుల్లెట్ ఇతర నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కంఠేశ్వర్/నిజామాబాద్‌సిటీ : స్కూల్, కాలేజీల బంద్ నిజామాబాద్ జిల్లా వ్యాప్తంగా విజయవంతం అయినట్టు వామపక్ష విద్యార్థి సంఘాల నాయకులు తెలిపారు. జిల్లా కేంద్రంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్, పిడిఎస్యు, ఎఐపిఎస్యు, ఏఐఎఫ్డిఎస్, పిడిఎస్యు, ఏఐఎస్ఐ ఆధ్వర్యంలో స్కూళ్ల, కాలేజీల బంద్ నిర్వహించారు. కార్యక్రమంలో ఏఐపిఎస్‌యూ జిల్లా కార్యదర్శి జ్వాల, ఏఐఎస్‌బీ రాష్ట్ర ఉపాధ్యక్షులు మహేష్‌రెడ్డి ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బోడ అనిల్, రఘురాం ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి, పిడిఎస్‌యు జిల్లా కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్, పి డి ఎస్ జిల్లా కార్యదర్శి కర్క గణేష్, ఏఐఎస్బి జిల్లా కన్వీనర్ గజానంద్, ఏఐపీఎస్ యు జిల్లా నాయకులు సాయి, ఏఐఎఫ్డిఎస్ జాతీయ కన్వీనర్ మైత్రి రాజశేఖర్, వివిధ సంఘాల జిల్లా నాయకులు మహేష్ ,దీపిక గోపాల్ ,సాయి కుషన్, వంశీ, ఎస్.కె అశుర్ , దేవిక మనోజ్ నిఖిల్ సునీల్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో

జుక్కల్ : జుక్కల్ మండలంలోని విద్యాసంస్థల బంద్ విజయవంతం అయినటుట ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి మష్టాజీ తెలిపారు. తెరిచి ఉన్న స్కూళ్లను మూసివేయించినట్టు తెలిపారు.

రామారెడ్డి : విద్యారంగంలో నెలకొన్న సమస్యల పరిష్కారం కోసం ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో విద్యాసంస్థల బంద్ నిర్వహించారు. పోసానిపేటలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలను బంధు చేయగా, మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఏఐఎస్ఎఫ్ నాయకులు బంధు చేసి నిరసన తెలిపారు.

లూజ్‌గా విత్తనాలు విక్రయిస్తే పీడీయాక్ట్



రికార్డులు తనిఖీ చేస్తున్న అపర్ణ

నవతెలంగాణ-తాడ్వాయి

విత్తన దుకాణాలలో లూజ్‌గా(కుల్లాగా) విత్తనాలు విక్రయిస్తే పీడీ యాక్ట్ కింద కేసు నమోదు చేస్తామని కామారెడ్డి వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు అపర్ణ తెలిపారు. తాడ్వాయి మండల కేంద్రంలోని విత్తన, పురుగుమందుల దుకాణాలను ఆమె బుధవారం తనిఖీ చేశారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... కొందరు డీలర్లు కుల్లాగా విత్తనాలు విక్రయిస్తున్నారని, అలాంటివారు అలాగే కుల్లగా విత్తనాలు విక్రయిస్తే పీడీ యాక్ట్ కింద కేసు నమోదు చేస్తామని తెలిపారు. రైతులకు నాణ్యమైన విత్తనాలు, పురుగుమందులు విక్రయించాలని సూచించారు. పురుగుమందులకు విత్తనాల బస్తాలకు కచ్చితంగా బిల్లులు ఇవ్వాలని తెలిపారు. లేబుల్ ఉన్న విత్తన విత్తనాల బ్యాగులను, పురుగుమందులను విక్రయించాలన్నారు ఎక్కడైనా లే బిల్లులు లేకుండా విత్తనాలు, పురుగుమందులు విక్రయిస్తే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ప్రతి దుకాణంలో స్టాక్ బోర్డ్, ధరల పట్టిక ఉండాలన్నారు. రైతులు తీసుకునే విత్తనాలు పురుగుమందుల బిల్లుల పైన కచ్చితంగా రైతుల సంతకం తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి మండల వ్యవసాయ అధికారి శ్రీనివాసరావు, తాడువాయి మండల వ్యవసాయ శాఖ అధికారి శ్రీకాంత్, పురుగుమందుల విత్తనాల డీలర్లు శ్రీనివాస్ రెడ్డి, తిరుమల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

హరితహారంలో మొక్కలు పంపిణీ

నవతెలంగాణ-లింగంపేట్

లింగంపేట్ మండలంలోని సజ్జన్‌పల్లి గ్రామపంచాయతీ పరిధిలో బుధవారం హరితహారంలో భాగంగా మొక్కలు పంపిణీ చేశారు. సర్పంచ్ పుట్టి పోచయ్య చేతుల మీదుగా మొక్కలు పంపిణీ చేసినట్టు తెలిపారు. మొక్కలు ఏపుగా పెరిగినట్లయితే ఇంటికి అవసర పడతాయని కచ్చితంగా పెంచాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ రాజు కోఆప్షన్ సభ్యులు పెద్దల సాయిలు, వార్డు మెంబర్లు, మాసన్న గారి బుజ్జి, కాశిరాం, అంగన్వాడి ఆశ వర్కర్ డ్వాక్రా మహిళలు సిద్ధి రాములు గ్రామస్తులు పాల్గొన్నారు.

జీపీ కార్మికులను పర్మినెంట్ చేయాలి

- అప్పటి వరకు సమ్మె కొనసాగిస్తూనే ఉంటాం
- యూనియన్ జిల్లా అధ్యక్షులు వెంకట్‌గౌడ్

నవతెలంగాణ-తాడ్వాయి/రామారెడ్డి/రాజంపేట్

గ్రామాలలోని గ్రామపంచాయతీలలో విధులు నిర్వహిస్తున్న గ్రామపంచాయతీ కార్మికులను ప్రభుత్వం భేషరతుగా పర్మినెంట్ చేయాలని గ్రామపంచాయతీ కార్మికుల సంఘం జిల్లా అధ్యక్షులు వెంకట గౌడ్ డిమాండ్ చేశారు. అప్పటి వరకు సమ్మె కొనసాగిస్తామని స్పష్టం చేశారు. తాడ్వాయి మండల కేంద్రంలో కొనసాగుతున్న సమ్మె శిబిరాన్ని బుధవారం సందర్శించి సంఘీభావం తెలిపారు. అర్ధనగ్న ప్రదర్శనతో కార్మికులు నిరసన వ్యక్తం చేశారు. కార్మికులు రోజుకు 10 గంటల పాటు వెట్టి చాకిరి పనులు నిర్వహిస్తున్నారని తెలిపారు. ప్రభుత్వం ప్రతి గ్రామపంచాయతీ కార్మికునికి నెలకు రూ.19 వేలు వేతనం చెల్లించాలని కోరారు. గ్రామ పంచాయతీ కార్మికులు మృతిచెందితే వారి కుటుంబాలకు రూ.10 లక్షలు ఆర్థిక సాయం అందించాలన్నారు. కార్మికుల సమస్యలు పరిష్కరించే వరకు పోరాటం ఆగబోదని తెలిపారు. ఈ కార్యక్ర మంలో తాడ్వాయి మండల గ్రామ పంచాయతీ కార్మికుల సంఘం అధ్యక్షులు శివానందం గౌడ్, నాయకులు శ్రీనివాస్, గంగారాం, స్వామి పాల్గొన్నారు.



తాడ్వాయిలో మాట్లాడుతున్న వెంకట్‌గౌడ్

హక్కులు సాధించేవరకు పోరాటం చేద్దాం

రామారెడ్డి : పంచాయతీ కార్మిక సిబ్బంది, తమ హక్కులను సాధించేవరకు, అధైర్య పడకుండా అలుపెరుగని పోరాటం చేయాలని జిల్లా పరిషత్ ఫ్లోర్ లీడర్ నా రెడ్డి మోహన్ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో జీపీ కార్మికులు చేపట్టిన సమ్మె ఏడవ రోజుకు చేరుకోగా.. బుధవారం ఆయన సమ్మె శిబిరాన్ని సందర్శించి మద్దతు తెలిపారు. సీఎం కేసీఆర్ తెలంగాణలో కాంట్రాక్టు ఉద్యోగాలు ఉండదని చెప్పి, పంచాయతీ కార్మిక సిబ్బందిని వెట్టిచాకిరి చేయిస్తూ, రాష్ట్రంలో నియంతృత్వ పాలన కొనసాగుతుందని అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మహేందర్ రెడ్డి, కార్మిక సంఘం నాయకులు శ్రీధర్, ఓరగంటి రాజయ్య రాజారాం, మేడిపల్లి గంగరాజు, శంకర్ పాల్గొన్నారు.

జీపీ కార్మికుల అర్ధనగ్న ప్రదర్శన

రాజంపేట్ : మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో తలపెట్టిన జిపి కార్మికుల సమ్మె బుధవారానికి ఏడవ రోజులకు చేరుకుంది. ఇందులో భాగంగా జీవో 60ని అమలు చేసి తమ వేతనాలు పెంచాలని అర్ధ నగ్న ప్రదర్శన నిర్వహించారు. గత వారం రోజులుగా సమ్మె చేపడుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని వెంటనే ప్రభుత్వం స్పందించి తమ సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో మండల అధ్యక్షులు బద్రప్ప, ఉపాధ్యక్షులు ప్రశాంత్, ప్రధాన కార్యదర్శి సోపాన్, కార్యదర్శి గంగాధర్, కోశాధికారి రవి గౌడ్, శివ కుమార్, సంతోష్, రమేశ్, శ్రీనివాస్, రాజు, నరేష్, శ్యామల, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.



రాజంపేట్‌లో అర్ధనగ్న ప్రదర్శనతో జీపీకార్మికుల నిరసన



రామారెడ్డిలో మాట్లాడుతున్న నారెడ్డి మోహన్‌రెడ్డి

పరీక్షల్లో ఒకరు డిబార్

నవతెలంగాణ-డిచ్‌పల్లి

తెలంగాణ యూనివర్సిటీ పరిధిలో బుధవారం ఉదయం జరిగిన డిగ్రీ 6వ.రెగ్యులర్ సెమిస్టర్ పరీక్షలో 8259మంది విద్యార్థులకు గాను 7600మంది విద్యార్థులు హాజరయ్యారని, 659గురు విద్యార్థులు గైర్హాజరయ్యారని తెలంగాణ యూనివర్సిటీ పరీక్షల నియంత్రణ అధికారిని ప్రొఫెసర్ డాక్టర్ అరుణ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. మధ్యాహ్నం జరిగిన యూజీ 01వ రెగ్యులర్ మరియు బ్యాక్ లగ్ సెమిస్టర్ పరీక్షకు 5023 మంది విద్యార్థులకు గాను 4363 విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారని, 660 మంది విద్యార్థులు గైరాజరయ్యారని పేర్కొన్నారు. బ్యాక్ లాగ్ పరీక్షలో నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని నిశిత డిగ్రీ కళాశాలలో ఒకరు డిబార్ అయ్యారని తెలిపారు.

చేనేత ఐక్యవేదిక కమిటీకి నియామక పత్రాలు అందజేత

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ

తెలంగాణ చేనేత ఐక్యవేదిక రాష్ట్ర కమిటీ ఆదేశానుసారం రాష్ట్ర అధ్యక్షులు రాపోలు వీరమోహన్, రాష్ట్ర కోశాధికారి సిలివేరి గణేష్ ఆధ్వర్యంలో జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షులు దీకొండ యాదగిరి, ప్రధాన కార్యదర్శి పుల్గం హన్మండ్లు, పట్టణ అధ్యక్షులు గుజ్జేటి వెంకటనర్సయ్య చేతుల మీదుగా నూతన కమిటీకి నియామక పత్రాలు అందజేశారు. నూతన కమిటి జిల్లా చేనేత ఐక్య వేదిక కమిటి అధ్యక్షులు బేజుగం నర్సింలు, కార్యనిర్వాక అధ్యక్షులు బాస రామలింగం, ఉపాధ్యక్షులు సిలివేరి శంకర్, చిట్ల శ్యామ్ సుందర్, భోగ రామస్వామి, ప్రధానకార్యదర్శి కన్నెపల్లి ప్రసాద్, కార్య నిర్వాహక కార్యదర్శి ఎర్రగుంట లక్షణ్, సహాయ కార్యదర్శి మార మహేష్, సాయిలు కు నియామక పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో రాపెల్లి గురుచరణం, బింగి ప్రకాష్, గోనే సోమయ్య, బింగి మోహన్, తదితరులు పాల్గొన్నారు.

రేవంత్‌రెడ్డి రైతులకు క్షమాపణ చెప్పాలి

- బీఆర్ఎస్ నాయకుల డిమాండ్
- రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మల దహనం

బీఆర్ఎస్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అందిస్తున్న ఉచిత విద్యుత్‌పై కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు రేవంత్ రెడ్డి అనుచిత వ్యాఖ్యలు చేశారని బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం నిజామాబాద్ జిల్లాలో నిరసనలు వ్యక్తంచేశారు. రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మలను దహనం చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-విలేకరులు

కంఠేశ్వర్: నగరంలోని ధర్నా చౌరస్తా లో రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా మేయర్ దండు నీతూ కిరణ్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఉచిత 24 గంటల విద్యుత్ అందిస్తే ఓర్వలేని రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉచిత విద్యుత్ అవసరం లేదని, ఎకరానికి ఒక గంట చొప్పున ఇస్తే సరిపోతుందని అనుచిత వ్యాఖ్యలు చేశారని అన్నారు. కార్యక్రమంలో నగర బీఆర్ఎస్ అధ్యక్షులు సిర్ప రాజు, కార్పొరేటర్లు, నాయకులు, రైతులు పాల్గొన్నారు.

నిజామాబాద్ రూరల్: ఆర్యనగర్ సబ్ స్టేషన్ న్ ముందు నాలుగో డివిజన్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో దిష్టిబొమ్మ దహనం చేశారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు నాగల శ్రీకాంత్ చౌదరి బిసి డివిజన్ అధ్యక్షులు మల్లెపూల నరసింహ చారి, బీఆర్ఎస్వీ ఉపాధ్యక్షులు అభిలాష్, పార్టీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

నిజామాబాద్ రూరల్ మండల జడ్పీటీసీ సుమలత గోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో మల్కాపూర్ గ్రామంలో సబ్ స్టేషన్ వద్ద రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేసి తెలంగాణ రైతులకు దిష్టి తీశారు. కార్యక్రమంలో నిజామాబాద్ రూరల్ మండల నాయకులు గుండారం సర్పంచ్ లక్ష్మణరావు , మల్కాపూర్ సర్పంచ్ శేఖర్ గౌడ్ , మల్కాపూర్ ఎంపీటీసీ సాయన్న, గుండారం ఎంపీటీసీ అంకల గంగాధర్, చైర్మన్ శ్రీధర్, పాల్గొన్నారు.

కొత్తపేట సబ్ స్టేషన్ వద్ద బీఆర్ఎస్ కుటుంబ సభ్యుల తో ధర్నా నిర్వహించారు. అనంతరం రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మ దహనంచేసి పిండ ప్రదానం చేశారు. ఎంపీపీ బానోత్ అనూష ప్రేమ్ దాస్, గ్రామ సర్పంచ్ బోడిగే లావణ్య ప్రవీన్ గౌడ్, సొసైటీ చైర్మెన్ పైసా స్వామి, ఎస్ టి సెల్ అధ్యక్షుడు గోపాల్ నాయక్, వసంత్ రావు పాల్గొన్నారు.

రెంజల్: బీఆర్ఎస్ నాయకులు రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను మండలంలోని సాటాపూర్ చౌరస్తాలో దహనం చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ మండల అధ్యక్షులు శేషు గారి భూమారెడ్డి మాట్లాడారు. కార్యక్రమంలో సర్పంచ్ విఠార్ పాష, ఎంపీటీసీలు ఎస్కే అహ్మద్, అసద్‌బేగ్, స్థానిక నాయకులు రఫీక్, ఎండి మౌలానా, రెంజల్ సింగిల్ విండో మాజీ చైర్మన్ ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

మోపాల్: మండలంలోని తానాకుర్ది సబ్ స్టేషన్. ముందట జెడ్పిటిసి కమల నరేష్, మండల అధ్యక్షుడు మోచ్చ శ్రీనివాస్ ఆధ్వర్యంలో రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా ప్రణాళిక సంఘం సభ్యులు బాజీరెడ్డి జగన్ హాజరయ్యారు వారు మాట్లాడుతూ. రేవంత్ రెడ్డి రైతులందరికీ క్షమాపణ చెప్పాలని ముక్కు నేలకు రాయాలని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం 24 గంటలు ఉచిత విద్యుత్ ఇస్తుంటే ఎక్కడ విద్యుత్ ఇస్తున్నారని అనడం ఆశ్చర్యకరమని అన్నారు. కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు శ్రీనివాసరావు, పీఏసీఎస్ చైర్మన్ ఎన్డీసీసీ డైరెక్టర్ చంద్రశేఖర్ రెడ్డి, సర్పంచులు పాల్గొన్నారు

బోధన్ టౌన్: బోధన్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను బీఆర్ఎస్ పార్టీ నేతలు దహనం చేశారు.

కమ్మర్‌పల్లి : మండలంలోని అన్ని గ్రామాల్లో ఆయా గ్రామ శాఖ అధ్యక్షుల ఆధ్వర్యంలో 24 గంటల ఉచిత విద్యుత్ పై టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలను నిరసిస్తూ ఆయన దిష్టిబొమ్మ దహనం చేసి నిరసన తెలిపారు. మండల కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రేగుంట దేవేందర్ మాట్లాడుతూ... ఉచితాలు వద్దంటున్న రేవంత్ రెడ్డికి రైతులు తగిన బుద్ధి చెబుతారన్నారు. బీజేపీ మోటార్లు కు మీటర్లు పెట్టాలంటే, కాంగ్రెస్ 24గంటల విద్యుత్ వద్దు అంటోందని ఈ రెండు పార్టీలు ప్రజలను మోసం చేయాలని చూస్తున్నాయన్నారు. కార్యక్రమంలో సర్పంచులు, ఎంపీటీసీలు, గ్రామ శాఖ అధ్యక్షులు, రైతుబంధు సమితి సభ్యులు పాల్గొన్నారు.

బోధన్ : బోధన్ మండలం రాంపూర్ చౌరస్తా వద్ద రైతులతో కలిసి బిఆర్ఎస్ నాయకులు టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేశారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కోట గంగారెడ్డి, సాలూర మండలాల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు నర్సయ్య, ఏఎంసీ వైస్ చైర్మన్ సాలూర షకీల్, బి ఆర్ ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి సిర్ప. సుదర్శన్, సర్పంచ్‌లు, నియోజకవర్గం యూత్ నాయకులు పాల్గొన్నారు.

మెండోర : మండలంలోని సావెల్ , చాకిర్యల్ , పోచంపాడ్ గ్రామాలలో రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మలను దహనం చేశారు. కార్యక్రమాలలో బీఆర్ఎస్ గ్రామస్థాయి అధ్యక్షులు సాద అనిల్, కొడంజమూర్ రాజు, సర్పంచులు నేల.లావణ్య లింగన్న ,ఎడ్ల.లింగు దేవన్న , మిస్బొద్దిన్, ఉప సర్పంచ్‌లు, ఎంపిటిసి పుప్పాల.రాజేశ్వర్ పాల్గొన్నారు.

వర్ని: చందూర్, వర్ని, మోస్రా, రుద్రూర్ మండలంలో దిష్టి బొమ్మ దహనం చేశారు. ఓటుకు నోటు దొంగ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి తెలంగాణ ప్రజానీకాన్ని, తెలంగాణ రైతాంగాన్ని కించపరచడం సిగ్గు చేటని బీఆర్ఎస్ నాయకులు మండిపడ్డారు. కార్యక్రమం లో మండల అధ్యక్షులు మూడ్ అంబర్ సింగ్, పిఏసి ఎస్ చైర్మన్ ప్యారం అశోక్ యాదవ్, సర్పంచ్‌లు కర్లం సాయరెడ్డి, బోడోళ్ళ సత్యనారాయణ, దేవి సింగ్, రవి, సీనియర్ నాయకులు అరికెల సాయరెడ్డి, బట్టు మోహన్, ఘనపూర్ గ్రామ అధ్యక్షులు కృష్ణ గౌడ్, ఏఎంసి వైస్ చైర్మన్ గోపాల్ పాల్గొన్నారు.

ముప్కాల్: మండల కేంద్రంలోని గాంధీ విగ్రహం వద్ద రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. సీనియర్ నాయకులు, ఎంపీపీ భర్త సామ వెంకట్ రెడ్డి మాట్లాడారు. కార్యక్రమంలో జడ్పీటీసీ భర్త బద్దం నర్సారెడ్డి, టౌన్ అధ్యక్షులు పెంటు గంగాధర్, కో అప్షన్ సభ్యులు మునిరొద్దీన్, వేంపల్లి సొసైటీ చైర్మన్ జక్క రాజేశ్వర్, వేంపల్లి ఉప సర్పంచ్ జక్క గంగాధర్ పాల్గొన్నారు.

భీంగల్: మండలంలోని పలుగ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసి చౌట్‌పల్లి రవి, యంపిపి ఆర్మూర్ మహేష్, పార్టీ అధ్యక్షుడు నర్సయ్య మల్లెల లక్ష్మణ్ , శర్మనాయక్, అన్ని శాఖల నాయకులు పాల్గొన్నారు.

కోటగిరి: మండల కేంద్రంలో రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేశారు బిఆర్ఎస్ నాయకులు వల్లేపల్లి శ్రీనివాసరావు, ఏజాస్ ఖాన్, కిషోర్ బాబు, మార్కెట్ కమిటీ చైర్మన్ అమీద్, తదితరులు పాల్గొన్నారు

డిచ్‌పల్లి: రైతులకు మూడు గంటలు కరెంట్ రైతులకు సరిపోతుందని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రేవంత్ రెడ్డి మాటలకు నిరసనగా విద్యుత్ సబ్ స్టేషన్‌ల ముందు ఉమ్మడి జిల్లాల ఐడిసిఎంఎస్ చైర్మన్ బొంబాయి మోహన్, మండల పార్టీ అధ్యక్షులు చిలువెరి గంగా దాస్, చింతా శ్రీనివాస్ రెడ్డి, ఎంపీపీ బాదవత్ రమేష్ నాయక్ ఆధ్వర్యంలో రేవంత్ రెడ్డి బొమ్మలను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డిచ్‌పల్లి మండలంలోని మెంట్రాజ్ పల్లి, బర్ధిపూర్, రాంపూర్, ఇందల్ వాయి మండలంలోని నల్లవెల్లి, గన్నారం, ఇందల్ వాయి, ఎల్లారెడ్డిపల్లి, తదితర చోట్ల దిష్టిబొమ్మలను దహనం చేశామని వారన్నారు. రేవంత్ రెడ్డి రైతులందరికీ క్షమాపణలు చెప్పాలని, మరోసారి ఇలాంటి వ్యాఖ్యలు చేస్తే ఖబడ్దార్ అని హెచ్చరించారు. కార్యక్రమంలో సర్పంచులు విజయ లక్ష్మారెడ్డి, తేలు విజయ్, మోహన్ నాయక్, మండల బీసీ సెల్ అధ్యక్షులు సాంబార్ విట్టల్, మండల జనరల్ సెక్రెటరీ భూసాని మహేష్, సర్పంచ్లు తారా సింగ్, రఘు, బంజారా నాయకులు పాల్గొన్నారు.


కంఠేశ్వర్ : నిజామాబాద్ జిల్లాకేంద్రంలో రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు


డిచ్‌పల్లి : ఇందల్‌వాయి మండలం నల్లవెల్లి సబ్‌స్టేషన్‌లో..


నిజామాబాద్‌రూరల్: కొత్తపేటలో..


కమ్మర్‌పల్లిలో..

పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కారానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి

- బీఎల్‌పి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దండి వెంకట్

నవతెలంగాణ-కంఠేశ్వర్

గ్రామీణ ప్రాంతాల్లో శానిటేషన్ సిబ్బందికి కనీస వేతనాలు అమలు చేయడంలో బీఆర్ఎస్ ప్రభుత్వం గత తొమ్మిది సంవత్సరాలుగా వివక్షత చూపుతుందని బహుజన లెఫ్ట్ పార్టీ-బిఎల్‌పి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దండి వెంకట్ విమర్శించారు. బుధవారం నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని సుభాష్ నగర్‌లోగల పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల్లో శానిటేషన్ సిబ్బందిలో 90% శాతం కార్మికులు ఎస్సీలు పనిచేస్తే 10శాతం ఇతర బహుజన సామాజిక కులాలకు చెందిన వారు పనిచేస్తున్నారని తెలిపారు. ఉమ్మడి రాష్ట్రంలో, ఇప్పుడు తెలంగాణ రాష్ట్రంలో పంచాయతీ కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయడంలో వివక్ష చూపుతున్నాయని ఆరోపించారు. వారం రోజులుగా గ్రామ పంచాయతీ కార్మికులు చేస్తున్న సమ్మెకు బహుజన లెఫ్ట్ పార్టీ పూర్తి మద్దతు ఇస్తుందని తెలిపారు. సమావేశంలో బహుజన మహిళా సంఘం రాష్ట్ర కన్వీనర్ సబ్బని లత, బీఎల్‌పి జిల్లా కన్వీనర్ కాంబ్లే మధు, .జీ.గోపి ఎ.రాజు, కె.రాజు పాల్గొన్నారు.

సదరన్ స్లాట్ బుకింగ్ సమయం పెంచాలి

- వికలాంగుల పట్ల నిర్లక్ష్యం చేయొద్దు
- వీహెచ్‌పీఎస్

నవతెలంగాణ-బోధన్/ముప్కాల్

సదరన్ క్యాంప్ కోసం స్లాట్ బుక్ చేసుకున్న వికలాంగులకు అధికారులు గంటల వరకు మాత్రమే సమయం కేటాయించడంతో సమయం సరిపోక వికలాంగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, కావున వికలాంగులకు ఇబ్బంది పెట్టకుండా, స్లాట్ బుకింగ్ సమయాన్ని పెంచాలని వికలాంగుల హక్కుల పోరాట సమితి జాతీయ నాయకురాలు సుజాత సూర్యవంశీ బుధవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. అధికారులు వికలాంగుల కోసం ఏర్పాటు చేసిన సదరం స్లాట్ బుకింగ్ సమయం ఒక్క గంట వ్యవధి మాత్రమే కేటాయిస్తున్నారని, ఇది సమంజసం కాదని పేర్కొన్నారు. ఒక గ్రామంలో సుమారుగా పదిమంది చొప్పున వికలాంగులు స్లాట్ బుకింగ్ చేసుకోవడానికి సమయం సరిపోక తీవ్ర ఆందోళన చెందుతున్నారని తెలిపారు. అధికారుల తీరు మార్చుకోవాలని ఆమే హెచ్చరించారు. స్లాట్ బుకింగ్ చేసుకోవడానికి దివ్యాంగులు మీసేవల చుట్టూ, ఎంపీడీవో ఆఫీసుల చుట్టూ, కలెక్టర్ ఆఫీసుల చుట్టూ తిరగవలసి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. పదే పదే వికలాంగుల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్న ప్రభుత్వానికి రానున్న రోజుల్లో తగిన బుద్ధి చెప్తామని హెచ్చరించారు. సదరన్ స్లాట్ బుకింగ్ కోసం ఉదయం 9 గంటల నుండి రాత్రి 9 గంటల వరకు సమయాన్ని కేటాయించాలని ఆమె రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

ముప్కాల్: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వికలాంగుల కోసం ఏర్పాటు చేసిన సదరం క్యాంపులో సమయం సర్దుబాటు చేయాలని కోరుతూ విజ్ఞాన్ వికలాంగుల సేవా సమితి జిల్లా అధ్యక్షులు గోపి శ్రీకాంత్ (ముప్కాల్) ఆధ్వర్యంలో బుధవారం రోజు జిల్లా కేంద్రంలో డీపీఎం రాజయ్యను కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. స్లాట్ బుకింగ్ సమయం ఒకగంట సేపు సమయం ఇవ్వడం సరైంది కాదన్నారు. సమయం పెంచాలన్నారు. ప్రతి గ్రామంలో పదుల సంఖ్యలో వికలాంగులు ఉన్నారన్న విషయాన్ని గుర్తుపెట్టుకొని ఉదయం నుంచి సాయంత్రం వరకు అవకాశం ఇవ్వాలని వినతిపత్రంలో కోరారు. కార్యక్రమంలో విజ్ఞాన్ వికలాంగుల సేవా సమితి జిల్లా సెక్రటరీ ఇప్ప రాధ, శంకర్ దాస్ తదితరులు పాల్గొన్నారు..

లయన్స్ ఆధ్వర్యంలో షుగర్ టెస్ట్

నవతెలంగాణ-ముప్కాల్

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని డాక్టర్ సుభాష్ హాస్పిటల్ వద్ద స్థానిక గ్రామస్తులకు మధుమేహం వైద్య పరీక్షలు బుధవారం నిర్వహించారు. దాదాపు 50 మందికి ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి మందులను అందజేశారు. లయన్స్ క్లబ్ ద్వారా మరిన్ని సేవలను అందిస్తామని లయన్స్ క్లబ్ అధ్యక్షులు ముస్కు రాజేశ్వర్ అన్నారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు ముస్కు రాజేశ్వర్, సెక్రెటరీ కట్ట మహేష్, ట్రెజరర్ జక్కుల రాము, చిల్క దినేష్, శ్రీనివాస్ రెడ్డి, సురేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు..

వినూత్నంగా ప్రాజెక్టులు చేయించాలి

- ఈ -మీఐఎస్ పోర్టల్ లో ఆన్లైన్లో నమోదు

నవతెలంగాణ-బోధన్ టౌన్

బోధన్ పట్టణంలోని రాకాసిపేట్‌లోగల విజయ మేరీ ఉన్నత పాఠశాలలో ఒకరోజు డివిజన్ స్థాయి సైన్స్ ఓరియంటేషన్ బోధన్ డివిజన్‌లోని ప్రాథమికొన్నత ఉన్నత పాఠశాలలలో బోధించే సైన్స్ టీచర్లకు బుధవారం నిర్వహించారు. ఈసందర్భంగా మండల విద్యా అధికారి నాగ్ నాథ్ మాట్లాడుతూ.. విద్యార్థులతో వినూత్న పద్ధతిలో సైన్స్ పాఠ్యాంశాల ద్వారా ప్రాజెక్టులు చేయించాలని ఉపాధ్యాయులకు తెలిపారు. అన్నీ యాజమాన్యాలు, ప్రభుత్వ పాఠశాలల నుంచి ఈ నెల 31 లోపు విద్యార్థుల ఐదు అంశాలలో ప్రాజెక్ట్స్ చేయించి ఈ -మీఐఎస్ పోర్టల్ లో ఆన్లైన్లో నమోదు చేసుకోవాలని జిల్లా సైన్స్ అధికారి గంగ కిషన్ తెలిపారు. కార్యక్రమంలో డివిజన్ లోని సైన్స్ ఉపాధ్యాయులు, ఎమ్ ఎల్,ఎస్ నగేష్, సిఆర్పి షఫీ పాల్గొన్నారు.

కొత్త పింఛన్లు పంపిణీ

నవతెలంగాణ-రెంజల్

మండలంలోని దూపల్లిలో సర్పంచ్ శనివారం సాయిరెడ్డి గ్రామంలో కొత్తగా వచ్చిన వారి పింఛన్లను బుధవారం పంపిణీ చేశారు. గ్రామంలో ఎనిమిది మందికి నూతనంగా పింఛన్లు రావడంతో వారికి అందజేసినట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి సిహెచ్ సాయి పాల్గొన్నారు.

ఇంగ్లీష్ ల్యాబ్ ప్రారంభించిన డీఐఈవో

నవతెలంగాణ-కోటగిరి

మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం ఇంటర్మీడియట్ కమిషనర్ నవీన్ మిట్టల్ ఆదేశాల మేరకు ప్రథమ సంవత్సర విద్యార్థులకు ఇంగ్లీష్ ల్యాబ్‌ను ఇంటర్మీడియట్ జిల్లా అధికారి రఘురాజ్ ప్రారంభించారు. 80 మార్కులు సబ్జెక్టు 20 మార్కులు ఇంగ్లీష్ ల్యాబ్‌కు ఉంటాయని పేర్కొన్నారు. ఇంగ్లీష్ కమ్యూనికేషన్ విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ఈసందర్భంగా నిజామాబాద్ గిరిరాజ్ కాలేజ్ ఆంగ్ల మాధ్యమ హెచ్‌ఓడి స్వామి, ఉపన్యాసకులు డాక్టర్ శ్యామ్, మోడల్ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్ రెడ్డి, కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ అనిల్ కుమార్ ఇంగ్లీష్ ల్యాబ్ గురించి వివరించారు.

ఆర్యవైశ్య నూతన కమిటీ ఎన్నిక

నవతెలంగాణ మోపాల్

మండలంలో ఆర్యవైశ్య సంఘం నూతన కమిటీని బుధవారం కంజర గ్రామంలో జరిగిన సంఘ సర్వసభ్య సమావేశంలో ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షుడిగా చారుగొండ శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా మారవిట్టల్, కోశాధికారిగా ఉప్పల సంతోష్, సభ్యులుగా అమర్నాథ్, లక్ష్మణ్, నర్సింలు, భరత్, సభ్యులను ఎన్నుకున్నట్టు తెలిపారు.

ఉచిత విద్యుత్ పేరుతో రైతులను మోసం చేస్తున్న కేసీఆర్

- కాంగ్రెస్ నాయకుల ధ్వజం
- ధర్నా, కేసీఆర్, కేటీఆర్ దిష్టిబొమ్మల దహనం

రేవంత్ రెడ్డి వ్యాఖ్యలను వక్రీకరించి బీఆర్ఎస్ నాయకులు దుష్ప్రచారం చేస్తున్నారని పేర్కొంటూ కాంగ్రెస్ నాయకులు బుధవారం కేసీఆర్, కేటీఆర్ దిష్టిబొమ్మలను దహనం చేశారు.

నవతెలంగాణ-విలేకరులు

కమ్మర్‌పల్లి: బీఆర్ఎస్ ప్రభుత్వం 24 గంటల ఉచిత విద్యుత్ పేరుతో రైతులను మోసం చేస్తుందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సుంకేట రవి అన్నారు. మండల కేంద్రంలోని 63 నెంబర్ జాతీయ రహదారిపై ధర్నా నిర్వహించి కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా సుంకెట రవి మాట్లాడుతూ రేవంత్ రెడ్డి వ్యాఖ్యలను వక్రీకరించి బీఆర్ఎస్ ప్రభుత్వం రైతులను రెచ్చగొట్టడం విడ్డూరమన్నారు. రాష్ట్రంలో మొదటగా రైతులకు ఉచిత విద్యుత్ అందించింది కాంగ్రెస్ ప్రభుతానిదేనని గుర్తుపెట్టుకోవాలన్నారు. తొమ్మిదేళ్లలో విద్యుత్ సంస్థలను 60 వేల కోట్ల అప్పుల్లో ముంచి తన అవినీతికి బలిపెట్టిన ఘనుడు కేసీఆర్ అని విమర్శించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి తిప్పిరెడ్డి శ్రీనివాస్, కార్యదర్శి తక్కూరి దేవేందర్, అబ్దుల్ రఫీ, కిషన్ కేత్ మండలాధ్యక్షుడు పడిగెల ప్రవీణ్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బోనగిరి భాస్కర్ పాల్గొన్నారు.

మోపాల్: మండలంలోని తనకుర్ది సబ్ స్టేషన్ ముందట కిసాన్ కేత్ జిల్లా అధ్యక్షుడు ముప్ప గంగారెడ్డి, మండల అధ్యక్షుడు సాయి రెడ్డి ఆధ్వర్యంలో కెసిఆర్ దిష్టిబొమ్మతో శవయాత్ర నిర్వహించి అనంతరం దహనం చేశారు. ఈసందర్భంగా ముప్ప గంగారెడ్డి మాట్లాడుతూ.. రైతులకు 24 గంటలు కరెంటు ఇవ్వడం లేదని, కావాలంటే సబ్ స్టేషన్ పరిధిలో రికార్డ్ బుక్స్ వెరిఫై చేయాలని అన్నారు. రైతులు వర్షాలు లేక కరెంటు సరిగ్గారాక వరి నాట్లు కూడా వేసుకునే పరిస్థితిలో లేరని ఇలాంటి దౌర్భాగ్య ప్రభుత్వం ఏ రాష్ట్రంలో లేదని విమర్శించారు. రేవంత్ రెడ్డి మాటల వక్రీకరించి ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని, రేవంత్ రెడ్డిని ధైర్యంగా ఎదుర్కొనే సత్తా లేక ఇలా చిల్లర చేష్టలు చేసి రైతులను, ప్రజలను తప్పుదోవ పట్టించే విధంగా చూస్తున్నారని మండిపడ్డారు. కేసీఆర్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే రుణమాఫీ చేసి చూపించాలని, కౌలు రైతులను ఆదుకోవాలని డిమాండ్‌చేశారు. కేసీఆర్ ప్రభుత్వానికి దమ్ము ధైర్యం ఉంటే రేవంత్ రెడ్డితో చర్చకు సిద్ధంగా ఉండాలని సవాల్ విసిరారు. కార్యక్రమంలో టిపిపిసి డెలిగేట్ శేఖర్ గౌడ్, సడక్ శేఖర్ రెడ్డి పాల్గొన్నారు

వర్ని: వర్ని, రుద్రూర్ మండల కేంద్రంలో సబ్ స్టేషన్ ఎదురుగా కెసిఆర్ దిష్టిబొమ్మ దహనం చేసి ధర్నా చేశారు. ఈ సందర్భంగా చందూర్ జడ్పీటీసీ అంబర్ సింగ్, మాజీ ఎంపీటీసీ ఫోరమ్ అధ్యక్షులు యలమంచిలి శ్రీనివాస్ రావు మాట్లాడుతూ రుణమాఫీ చేయటంలో విఫలం అయిన కెసిఆర్ ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేసి సన్యాసం తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు సురేష్ బాబా, డీసీసీ డెలిగేట్ గంగాప్రసాద్, మండల ఉపాధ్యక్షులు రెడ్డి రాంబాబు, సొసైటీ డైరెక్టర్ గంగప్ప, సుద్దులం మాజీ సర్పంచ్ పీర్యానాయక్, మొయినుద్దీన్, జంపాల రామకృష్ణ, మార్ని రాజేష్, రెడ్డి పృథ్వి, హన్మంతరావు, జంగం శివ, నారాగౌడ్, వెంకట్ గౌడ్, పాల్గొన్నారు.

రెంజల్ : పిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి మాట్లాడిన మాటలకు టీఆర్ఎస్ పార్టీ నేతలు, ఎమ్మెల్యేలు, మంత్రులు వక్రీకరించారని మండిపడుతూ కాంగ్రెస్‌నాయకులు మండలకేంద్రంలోని సబ్‌స్టేషన్ ఎదుట కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు సాయిబాబా గౌడ్, ఎమ్మెల్ రాజు, సిద్ధ సాయిలు, రాకేష్, రవి, సద్దాం, హైమద్ పాల్గొన్నారు.

బోధన్: సాలూర మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగ మండల కిసాన్ సెల్ అధ్యక్షులు మంధర్న రవి మాట్లాడుతూ ప్రభుత్వం 24గంటల ఉచిత కరెంట్ పేరుతో రైతులను మోసం చేస్తుందని అన్నారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు అల్లే రమేష్ , వర్కింగ్ ప్రెసిడంట్ నరేందర్ రెడ్డి , రాష్ట్ర యూత్ కాంగ్రెస్ సంయుక్త కార్యదర్శి రవీందర్ రెడ్డి , రాహుల లక్ష్మణ్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చిద్రపు అశోక్, మాజీ ఎంపీటీసీ శంకర్, ఎన్ఎస్ యూఐ మండల అధ్యక్షులు అనిల్, సోషల్ మీడియా లక్ష్మన్ పాల్గొన్నారు

మోర్తాడ్: మండల కేంద్రంలోని సబ్ స్టేషన్ వద్ద సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మ దహనంచేసి పిసిసి అధికార ప్రతినిధి వేణుగోపాల్ యాదవ్‌మాట్లాడారు. అమెరికాలో ఎన్నారైల సమావేశంలో తెలంగాణ పిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఎనిమిది గంటల విద్యుత్ ఇస్తామని మాట్లాడారని, దానిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు వక్రీకరిచడం ఉపసంహరించుకొని రేవంత్ రెడ్డికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు రాములు, మైపాల్, సుధీర్, నరసయ్య రాజశేఖర్, అశోక్, దేవేందర్, భాస్కర్ పాల్గొన్నారు.

భీంగల్: రాష్ట్రంలో అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీ నాయకులు నిరసనలు తెలిపిడం విడ్డూరమని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బొరిరె స్వామి అన్నారు. మండలకేంద్రంలోని సబ్‌స్టేషన్ వద్ద రైతులకు 24 గంటల నాణ్యమైన కరెంట్‌ను అందిచాలని కోరుతూ ధర్నా చేపట్టి సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేసి ఏడికి వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా స్వామి మాట్లాడారు. లోవోల్ట్ కరెంట్ వల్ల ట్రాన్స్‌పార్మర్లు కాలిపోయి రైతులు ఇబ్బందులు పడుతున్నారని పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి నాణ్యమైన కరెంట్ అందించాలని అన్నందుకు వక్రీకరించి బీఆర్ఎస్ నాయకులు నిరసలు చేయడం విడ్డూరమని అన్నారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు జీవన్, భోజగౌడ్, కుంట రమేష్, జేజే నర్సయ్య, గోపాల్‌నాయక్, అనంతరావ్,నాగేంద్రచరణ్‌గౌడ్,అవినాష్ తదితరులున్నారు.

ముప్కాల్ : 44వ జాతీయ రహదారికి అనుకోని ఉన్న సబ్ స్టేషన్ ఆవరణలో కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి గడ్డం చిన్నారెడ్డి ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు మగ్గిడి ముత్యం రెడ్డి, కిసాన్ కేత్ మండల అధ్యక్షులు బద్దం సాగర్ రెడ్డి, చందా రవి రెడ్డి, రాజ్ వెంకట్, పోల ప్రవీణ్, ఎర్రన్న రాకేష్, లోక సుభాష్, ఏట్టం మహేష్ యాదవ్, ఆకుల రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.


వర్ని: కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న నాయకులు


బోధన్: సాలూరాలో కేటీఆర్ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న నాయకులు


మోపాల్‌లో..


ముప్కాల్‌లో..

వైశ్య సంఘం ఆధ్వర్యంలో అన్నదానం



నవతెలంగాణ-భిక్కనూర్

మండల కేంద్రంలోని నగరేశ్వర ఆలయంలో బుధవారం పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో సంతోష్ మాత ఆలయ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. సంతోషిమాతకు మహిళలు పోసిన ఒడి బియ్యాన్ని ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో వండి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. పట్టణ ప్రజలు పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు నాగరాజు, కార్యదర్శి మధుసూదన్, కోశాధికారి అంజనేయులు, గౌరవ అధ్యక్షులు నాగరాజు, సభ్యులు పాల్గొన్నారు.

మంకీఫుడ్ కోర్టు దున్నివేత

- చర్యలు తీసుకోవాలని గాంధారి వాసుల డిమాండ్



నవతెలంగాణ-గాంధారి

గాంధారి గ్రామ పంచాయతీకి ఆధ్వర్యంలో శివారు ప్రాంతంలో ఏర్పాటు చేసిన మంకీ ఫుడ్ కోర్ట్ ను మండలంలోని పిస్కిల్ గుట్ట తండా వాసులు దున్నివేశారని, వారిపై చర్యలు తీసుకోవాలని సర్పంచ్ మమ్మాయి సంజీవ్ యాదవ్ డిమాండ్ చేశారు. బుధవారం ఆయన మాట్లాడుతూ లక్షల రూపాయల వెచ్చించి ఏర్పాటు చేసిన మంకీ ఫుడ్ కోర్ట్‌ను దున్నివేసినవారిపై అధికారులు కఠినచర్యలు తీసుకొని జరిగిన నష్టాని డబ్బులు రికవరీ చేయాలని కోరారు. మంకీ ఫుడ్ కోర్ట్‌ను దున్నివేయడంతో పిస్కిల్ గుట్ట వాసుల పై గాంధారి గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

రైతు బాగుపడుతుంటే ఓర్వలేక విమర్శలు

- బీఆర్ఎస్ నాయకుల ధ్వజం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం
- కాంగ్రెస్ మేనిఫెస్టోలో మూడు గంటల కరెంట్ పెట్టాలని సవాల్

నవతెలంగాణ-విలేకరులబృందం

కెసిఆర్ నాయకత్వంలో రైతులు బాగుపడుతుంటే చూస్తూ ఓర్వలేకనే రేవంత్ రెడ్డి విమర్శలు చేస్తున్నారని బీఆర్ఎస్ నాయకులు మండిపడ్డారు. దమ్ముంటే రానున్న ఎన్నికల్లో మీరు మాట్లాడిన విధంగా రైతులకు మూడు గంటల విద్యుత్ అందిస్తామని మేనిఫెస్టో విడుదల చేయాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ రంగానికి 24 గంటల ఉచిత కరెంట్ సరఫరాపై అనుచిత వ్యాఖ్యలు చేసిన టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి విమర్శలను ఖండిస్తూ పలు చోట్ల బీఆర్ఎస్ నాయకులు, రైతు నాయకులు ఆందోళన చేపట్టారు. రాస్తారోకోలు, ధర్నాలు చేపట్టిట, రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు.

నసురుల్లాబాద్ : నసురుల్లాబాద్ మండల కేంద్రంలో బిఆర్ఎస్ కమిటీ, రైతుల ఆధ్వర్యంలో బాన్సువాడ, బోధన్, నిజామాబాద్ వెళ్లే రహదారిపై ధర్నా నిర్వహించారు. ఇరువైపులా వాహనాలు ఎక్కడికక్కడ నిలిచిపోయాయి. అలాగే రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పెరిక శ్రీనివాస్ మాట్లాడుతూ




గాంధారిలో రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేస్తున్న నాయకులు.. జుక్కల్‌లో..



బిచ్కుందలో రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేస్తున్న నాయకులు

రైతును రాజుగా మారుస్తూ 24 గంటల ఉచిత విద్యుత్ రైతుబంధు, రైతు బీమా నిరంతర ఎరువుల సరఫరా వంటి అనేక కార్యక్రమాలు చేస్తున్న బి ఆర్ ఎస్ ప్రభుత్వం లో రైతుల మేలు కొరకు కోటి ఎకరాలకు సాగునీరు అందిస్తున్న ఏకైక రాష్ట్రంగా తెలంగాణ రాష్ట్రం ముందంజలో ఉందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి పాల్త్య విఠల్, సొసైటీ అధ్యక్షులు మారుతి పటేల్, దివిటీ శ్రీనివాస్, గంగారాం నాయకులు ప్రభాకర్ రెడ్డి, ప్రతాప్ సింగ్, సాయిలు యాదవ్, డాక్టర్ నారాయణ తదితులున్నారు

జుక్కల్ : రైతులను అవమానించేలా మాట్లాడి నందుకు రైతులకు రేవంత్‌రెడ్డి క్షమాపణలు చెప్పాలని, ఆ వ్యాఖ్యలను వెనక్కు తీసుకోవాలని జుక్కల్ మండల కేంద్రంలో బీఆర్ఎస్ నాయకులు నిరసన వ్యక్తం చేసి దిష్టి బొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో మండల నాయకులు నీలుపటేల్ సర్పంచ్‌లు పాల్గొన్నారు.



నసురుల్లాబాద్‌లో దిష్టిబొమ్మతో రోడ్డుపై రాస్తారోకో

గాంధారి : గాంధారి మండల కేంద్రంలోని నెహ్రూ చౌరస్తా వద్ద రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో జడ్పీటీసీ శంకర్ నాయక్, సొసైటీ చెర్మెన్ సాయికుమార్, గాంధారి మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు గాంధారి సర్పంచ్ మమ్మాయి సంజీవ్ యాదవ్, ఎంపిటిసి సభ్యులు పత్తి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

బిచ్కుంద : బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు వెంకట్రావు దేశాయ్, ఎంపీపీ అశోక్ పటేల్ ఆధ్వర్యంలో బిచ్కుందలో నాయకులు, రైతులు ర్యాలీ చేపట్టి బస్టాండ్ ఎదుట రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేశారు. కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి సంది సాయిరాం, మాజీ ఏఎంసీ చైర్మన్ శ్రీహరి రాజు, సర్పంచ్ అరుణ్ కుమార్, సీనియర్ నాయకులు హాజీ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

సదాశివనగర్ : మండలంలోని ఉత్తునూరులో రైతు వేదిక వద్ద రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను బిఆర్ఎస్ నాయకులు దహనం చేశారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ మోతే సాయవ్వ, టిఆర్ఎస్ అధ్యక్షులు గుడ్ల శ్రీకాంత్ రావు, ఎంపీటీసీ రామచంద్రరావు, కార్యదర్శి మొగుళ్ళ కార్తీక్ గౌడ్, నాయకులు పాల్గొన్నారు.

పెద్దకొడప్‌గల్ :మండల కేంద్రంలో 164 జాతీయ రహదారిపై రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ హనుమంత్ రెడ్డి, సర్పంచ్ తిరుమలరెడ్డి ఉప సర్పంచ్ విట్టల్, పండరి, మాజీ సర్పంచ్ పోచయ్య తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ నాయకులను అడ్డుకుందాం

రామారెడ్డి : రైతులకు అందిస్తున్న నాణ్యమైన ఉచిత విద్యుత్ పై అమెరికాలో పీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ, గ్రామాలకు వచ్చే కాంగ్రెస్ నాయకులను అడ్డుకోవాలని ఎంపీపీ నా రెడ్డి దశరథ్ రెడ్డి పిలుపునిచ్చారు. రెడ్డి పేటలో రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు రవీందర్ గౌడ్, ప్రధాన కార్యదర్శి బుచ్చిరెడ్డి, సర్పంచుల ఫోరం అధ్యక్షులు రామ్‌రెడ్డి, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు రాజా గౌడ్ తదితరులున్నారు.

ఎల్లారెడ్డి : ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయం ఎదుట బీఆర్ఎస్ నాయకులు రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో ఎల్లారెడ్డి మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ, నాయకులు జలందర్ రెడ్డి, అధిములం సతీష్,తిరుపతి, ఎగుల నర్సింహులు, అల్లం శ్రీను తదితరులు పాల్గొన్నారు.

భిక్కనూర్ : మండల కేంద్రంలో అధికార పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మను దహనం చేశారు. స్థానిక చౌరస్తా వద్ద అధికార పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున నిరసన చేపట్టారు. కార్యక్రమంలో ఎంపీపీ గాల్ రెడ్డి, భారత రాష్ట్ర సమితి అధ్యక్షులు నరసింహారెడ్డి, మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు హనుమంత్ రెడ్డి, ఆలయ పునర్నిర్మాణ కమిటీ చైర్మన్ మహేందర్ రెడ్డి పాల్గొన్నారు.

బీజేపీ ప్రభుత్వాన్ని గద్దె దించాలి

- జుక్కల్ నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు తోట లక్ష్మీ కాంతారావు



ఆందోళనలో మాట్లాడుతున్న లక్ష్మికాంతారావు

నవతెలంగాణ-పిట్లం

కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వాన్ని గద్దె దించాలని కాంగ్రెస్ పార్టీ జుక్కల్ నియోజకవర్గ ఇన్‌చార్జి తోట లక్ష్మికాంతారావు అన్నారు. రాహుల్ గాంధీ పట్ల బిజెపి ప్రభుత్వం కక్ష పూరిత ధోరణి ఖండిస్తూ పార్టీ కేంద్రకమిటీ పిలుపు మేరకు మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో బుధవారం సత్యాగ్రహ దీక్ష నిర్వహించారు. అనంతరం ప్రధాని మోడీ దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాహుల్ గాంధీకి రోజురోజుకు ప్రజలలో పెరుగుతున్న ఆదరణను తట్టుకోలేని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ , మరికొందరు బిజెపి నాయకులు కలిసి రాహుల్ గాంధీని అణిచివేయాలని దురుద్దేశంతో వేధింపులు మొదలుపెట్టి కోర్టులలో తప్పుడు కేసులు , సాక్షాధారాలు సృష్టించి రాహుల్ గాంధీకి శిక్ష పడేలా చేసి , వారి పార్లమెంటు సభ్యత్వాన్ని , రద్దు చేయించి , అధికార నివాసమును సైతం ఖాళీ చేయించారని అన్నారు. రాహుల్ గాంధీ పట్ల బిజెపి ప్రభుత్వం ఇంతటి దుర్మార్గానికి పాల్పడుతుందని మండిపడ్డారు.

రేవంత్‌రెడ్డి ఇటీవల అమెరికాలో రైతుల గురించి మాట్లాడుతున్న తరుణంలో కాంగ్రెస్ పార్టీ రైతులకు కరెంట్ ఇచ్చిందని, ప్రభుత్వ రాష్ట్ర ప్రభుత్వం కరెంట్ పేరుతో కమీషన్‌లు దండుకుంటుందని వివరిస్తుంటే ఆయన మాటలు వక్రీకరించారని మండిపడ్డారు. కేంద్రంలో , రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో పీసీసీ ప్రధాన కార్యదర్శి గడుగు గంగాధర్, మాజీ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రామ్ రెడ్డి, సీనియర్ నాయకులు మోహన్ రెడ్డి, మాజీ సర్పంచ్ పద్మనాభరెడ్డి, వార్డు మెంబర్ బొడ్లరాజు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్య కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

డిగ్రీ కాలేజీ అధ్యాపకుడికి డాక్టరేట్

నవతెలంగాణ-బిచ్కుంద



బిచ్కుంద ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జంతు శాస్త్ర అధ్యాపకులు (జువాలజీ) కొడకంటి అశోక్ ఉస్మానియా యూనివర్సిటీలో జంతుశాస్త్ర సీనియర్ ప్రొఫెసర్ జితేందర్ కుమార్ నాయక్ పర్యవేక్షణలో ఇన్సెక్ట్ పెస్ట్ స్టడీస్ ఆన్ సోయాబీన్ ఇన్ కామారెడ్డి డిస్ట్రిక్ట్ ఆఫ్ తెలంగాణ స్టేట్ అనే అంశంపై తన రీసెర్చ్ పూర్తి చేసి డాక్టరేట్ పట్టా అందుకున్నారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ చంద్రముఖర్జీ మాట్లాడుతూ కళాశాలలో డాక్టరేట్ కల్గిన అధ్యాపకుల సంఖ్య క్రమంగా పెరిగిందనీ విద్యార్థులలో ఉన్నత విద్యా ప్రమాణాలు పెంచడానికి ఎంతగానో ఉపయోగ పడుతుందని అన్నారు. కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ చంద్ర ముఖర్జీ, అధ్యాపకులు అభినందనలు తెలిపారు.

తపాలా శాఖ కార్యాలయంలో ఆధార్ సెంటర్



పలువురి ఆధార్‌లను అప్‌డేట్ చేస్తున్న సిబ్బంది

నవతెలంగాణ-లింగంపేట్

మండలం లోని లింగంపల్లి గ్రామంలో బుధవారం తపాల శాఖ ఆధ్వర్యంలో ఆధార్ నమోదు కేంద్రాన్ని ప్రారంభించినట్టు సర్పంచ్ బండి రాజయ్య తెలిపారు. చిన్నపిల్లల ఆధార్ నమోదు, ఆధార్ కార్డులో తప్పులుంటే వాటిని సరిచేసుకోవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ మన్నె భాగవ సాయిలు తపాల శాఖ బిపిఎం చంద్రశేఖర్ లింగం. ఆధార్ ఆపరేటర్ రవికుమార్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

విశ్వబ్రాహ్మణ భవన సంఘానికి భూమిపూజ



నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తున్న మున్సిపల్ చైర్మన్

నవతెలంగాణ-ఎల్లారెడ్డి

ఎల్లారెడ్డి పట్టణంలోని విశ్వబ్రాహ్మణ సంఘ భవనానికి బుధవారం మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ భూమి పూజ నిర్వహించారు. పట్టణంలోని ఒకటవ వార్డులో వీరబ్రహ్మేంద్రస్వామి గుడి పక్కన విశ్వబ్రాహ్మణ సంఘం భవనం నిర్మిస్తున్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ ఎల్లారెడ్డి మున్సిపాలిటీ పరిధిలో స్థానిక ఎమ్మెల్యే జాజాల సురేందర్ మున్సిపాలిటీ అభివృద్ధితోపాటు వివిధ సంఘాలకు 10 లక్షల చొప్పున నిధులు మంజూరు చేసినట్టు తెలిపారు. అదేవిధంగా పట్టణంలో అభివృద్ధి పనులు వేగవంతం జరుగుతున్నాయని గతంలో ఎన్నడూ లేని విధంగా ఎమ్మెల్యే జాజాల సురేందర్ ఎల్లారెడ్డి అభివృద్ధికి నిధులు తెస్తున్నారని అన్నారు. త్వరలోనే బస్టాండ్, ఇంటిగ్రేట్ మార్కెట్ అందుబాటులోకి వస్తున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు సంఘం, సెక్రెటరీ నవీన్, మున్సిపల్ కౌన్సిలర్ అల్లం శీను, బీఆర్ఎస్ నాయకులు విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు పెద్ద ఎత్తున కార్యక్రమంలో పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజన కార్మికులపై వివక్ష ఎందుకు..?

నవతెలంగాణ-ఎల్లారెడ్డి/రాజంపేట్/పెద్దకొడప్‌గల్

ప్రతినిధులందరికీ సక్రమంగా వేతనాలు చెల్లించే ప్రభుత్వం రెక్కాడితేగానే డొక్కనిండని పేద మధ్యాహ్న భోజన కార్మికుల పట్ల వివక్ష ఎందుకు చూపుతుందని ఏఐటీయూసీ ఎల్లారెడ్డి అధ్యక్షులు సోఫియా ప్రశ్నించారు. మధ్యాహ్న భోజన కార్మికుల సమ్మె శిబిరాన్ని బుధవారం సందర్శించి మాట్లాడారు. మూడు రోజులుగా ఆందోళన చేస్తున్నా. రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. పేద విద్యార్థులకు కడుపునిండా తిండి పెట్టే పేద బలహీన వర్గాలకు చెందిన మధ్యాహ్న భోజన కార్మికులకు తొమ్మిది నెలల బకాయిలు పెండింగ్‌లో పెట్టారని అన్నారు. ధనిక రాష్ట్రమని గొప్పలు చెప్పే ప్రభుత్వం ప్రభుత్వ బడులను కార్పొరేట్ స్థాయిలో తీర్చిదిద్దుతామని చెప్పే ప్రభుత్వం విద్యార్థులకు పెట్టే భోజనం ఖర్చులు కూడా చెల్లించలేని దుస్థితిలో ఉన్నదా అని ప్రశ్నించారు. నేడు చలో హైదరాబాద్‌ను విజయ వంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ నాయకులు సంగీత, గంగామని, చంద్రవ్వ, హుస్సేన్, బి అంబవ్వ పాల్గొన్నారు.

కార్మికులకు వేతనాలు, పెండింగ్ బిల్లులు చెల్లించాలి

రాజంపేట్ : మధ్యాహ్న భోజన పథక కార్మికుల



ఎల్లారెడ్డిలో మాట్లాడుతున్న సోఫియా



పెద్దకొడప్‌గల్‌లో వినతిపత్రం అందజేస్తున్న కార్మికులు

వేతనాలు వెంటనే పెంచాలని బుధవారం మండల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు లక్ష్మీనారాయణకు మధ్యాహ్న భోజన పథక కార్మికులు వినతి పత్రం అందజేశారు. అనంతరం మాట్లాడుతూ 2022 మార్చి 18న అసెంబ్లీలో ముఖ్యమంత్రి 2000 రూపాయలు పెంచుతున్నట్టు హామీ ఇచ్చారు. కానీ ఇప్పటికి 18 నెలలు గడుస్తున్న అది ఆచరణ లోకి రాలేదని వారు ఆ విధంగా వ్యక్తం చేశారు. పెండింగ్‌లో ఉన్న బిల్లును వెంటనే విడుదల చేయాలని, గుడ్లకు సంబంధించి బడ్జెట్‌ను విడుదల చేయాలని అదేవిధంగా జూన్ 20 నుంచి ప్రభుత్వం కొత్త మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనాలు అందించాలని సూచించడంతో తిరుగు తున్న నిత్యవసరాలకు అనుగుణంగా ప్రభుత్వం బడ్జెట్ విడుదల చేయడం లేదని వాళ్ళు తెలియ జేశారు. అంగన్వాడీలకు ఏ విధంగా ప్రభుత్వం గుడ్లను సరఫరా చేస్తుందో అదేవిధంగా పాఠశాల లకు కూడా ప్రభుత్వమే సరఫరా చేయాలని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో లావణ్య, శ్రీనివాస్, రామకృష్ణ, గణేష్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

డిమాండ్లు నెరవేర్చే వరకు వంటలు బంద్

పెద్దకొడప్‌గల్ : మండల కేంద్రంలో ఉన్నటువంటి పాఠశాలలో వంట చేస్తున్న మధ్యాహ్న భోజన కార్మికులందరూ వారి డిమాండ్ల సమస్య పరిష్కారం కొరకై కొనసాగిస్తున్న సమ్మె మూడో రోజుకు చేరింది. ఈ సందర్భంగా బుధవారం నాడు ఎమ్మార్వో, ఎంపీడీవో కార్యాలయ అధికారులకు తమ డిమాండ్లు నెరవేర్చే వరకు వంటలు చేయమని వినతి పత్రం అందజేశారు. అనంతరం భిక్షాటన చేసి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలలో వంట చేసిన కార్మికులందరూ పాల్గొన్నారు.

ఉచిత కరెంట్ ఇచ్చింది కాంగ్రెస్సే

- సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మ దహనం

నవతెలంగాణ-విలేకరులబృందం

రైతులకు ఉచిత కరెంటు ఇచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వమే అని, రానున్న ప్రభుత్వంలో 24 గంటలు ఇవ్వబోయేది కూడా కాంగ్రెస్ ప్రభుత్వమే నాయకు లు అన్నారు. కాంగ్రెస్ పార్టీకి వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేక రేవంత్‌రెడ్డి మాటలు వక్రీకరించి రైతులను మభ్యపెట్టాలని చూస్తున్నారని ఆరోపించారు. పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి పై మంత్రి కేటీఆర్ అనుచిత వ్యాఖ్యలు నిరసిస్తూ పలు చోట్ల కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మ దహనం చేశారు.

లింగంపేట్ : మండల కేంద్రంలోని సబ్‌స్టేషన్ ఎదుట కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన చేపట్టి సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మ దహనం చేశారు. కార్యక్ర మంలో పార్టీ మండల అధ్యక్షులు బద్ద చంద్రబాబు, రైని దేవేందర్, బైరయ్య, కాంత్ రెడ్డి, చంద్రయ్య లచ్చిరెడ్డి, సంగయ్య రాజు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సదాశివనగర్ : మండల కేంద్రంలోని సబ్‌స్టేషన్ ఎదుట సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేసి నాయకులు నినాదాలు చేశారు. కాంగ్రెస్ పార్టీ మండల లధ్యక్షులు కాత్మండి సంతోష్ పాటిల్ మాట్లాడుతూ రైతులకు ఉచిత విద్యుత్ అందించిన ఘనత కాంగ్రెస్ దేనని గుర్తు చేశారు.



తాడ్వాయిలో..




పెద్దకొడప్‌గల్‌లో సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మ దహనం.. సదాశివనగర్ సబ్‌స్టేషన్ వద్ద

కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి జైపాల్ రెడ్డి,తీర్మాన్ పల్లి సర్పంచ్ బాల్ రెడ్డి, యూత్ ప్రెసిడెంట్ కోతి లింగారెడ్డి, అశోక్ రెడ్డి, నరేష్ గౌడ్, కవీన్ తదితరులు పాల్గొన్నారు.

పెద్దకొడప్‌గల్ : మండల కేంద్రంలో విద్యుతు సబ్‌స్టేషన్ ఎదుట మాజీ ఎమ్మెల్యే గంగారం ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. రేవంత్‌రెడ్డి మాట్లాడిన మాటలను వక్రీకరిస్తూ ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారని సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మ దహనం చేశారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు మహేందర్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ప్రణయ్ రెడ్డి, సొసైటీ డైరెక్టర్ నాగిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు మాధవరావు తదితరులు పాల్గొన్నారు.

తాడ్వాయి: మాచారెడ్డిలో కాంగ్రెస్ పార్టీ నాయకులు.. సబ్‌స్టేషన్ ఎదుట సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మ దహనం చేశారు. పార్టీ మాచారెడ్డి మండల అధ్యక్షుడు సునావత్ గణేష్ నాయక్ సీనియర్ నాయకులు పొన్నాల లక్ష్మారెడ్డి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో యూత్ అధ్యక్షుడు చేలపురం రాజిరెడ్డి, ఎస్సీ సెల్ పొదర్ల రామచంద్రం, గ్రామ అధ్యక్షులు మజార్ రాజలింగం తదితరులు పాల్గొన్నారు.

ఎల్లారెడ్డి :ఎల్లారెడ్డిని స్థానిక సబ్ స్టేషన్ ముందు సీఎం కెసిఆర్ దిష్టిబొమ్మను కాంగ్రెస్ నాయకులు బుధవారం దహనం చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ నర్సింహులు, జనార్ధన్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, ఆఫీజ్,బాలకిషన్ పాల్గొన్నారు..

బీఆర్ఎస్ పార్టీకి బుద్ధి చెప్పాలి

రామారెడ్డి : మోసపూరిత హామీలతో, రైతులను మోసం చేసి గద్దెనెక్కిన బి ఆర్ ఎస్ పార్టీకి బుద్ధి చెప్పే రోజులు దగ్గర పడ్డాయని జిల్లా పరిషత్ ఫ్లోర్ లీడర్ నా రెడ్డి మోహన్ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ దిష్టిబొమ్మను, ఊరేగించి దహనం చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గిరి రెడ్డి మహేందర్ రెడ్డి, వడ్ల లక్ష్మణ్, గంగారెడ్డి, నామాల రవి, బండి ప్రవీణ్, పెండ్యాల నర్సారెడ్డి, చింతకుంట కిషన్, బి పేట నర్సింలు, పోతుల భాస్కర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

భిక్కనూర్ : 24 గంటలు కరెంటు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీదని, ముఖ్యమంత్రి కేసీఆర్, కొడుకు కేటీఆర్ తోడు దొంగలని కాంగ్రెస్ నాయకులు తీవ్రంగా విమర్శించారు. మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్ర కాంగ్రెస్ కార్యదర్శి ఇంద్రకరణ్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు చంద్రకాంత్‌రెడ్డి మాట్లాడారు. కార్యక్రమంలో భిక్కనూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు భీమ్ రెడ్డి, జిల్లా కిసాన్ సెల్ ఉపాధ్యక్షుడు కుంట లింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ముదిరాజ్ మహాసభ అధ్యక్షులకు సన్మానం

నవతెలంగాణ-దోమకొండ

తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ మహాసభ కామారెడ్డి జిల్లా అధ్యక్షులుగా భూపాల్ విజయనందు, దోమకొండ మండల అధ్యక్షులు గా నాగారపు రాములు ఎంపికైన సందర్భంగా దోమకొండలో కాంగ్రెస్ పార్టీ నాయకులు వారి కార్యాలయంలో బుధవారం సన్మానించారు. ముదిరాజ్‌లు సామాజికంగా రాజకీయంగా వెనుకబడ్డారని, ముదిరాజుల ను బీసీ డి నుండి బీసీ ఏ లోకి రిజర్వేషన్ ప్రభుత్వం వెంటనే మార్చాలని కోరారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు అనంతరెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు, సీతారామ్ మధు కాంగ్రెస్ సీనియర్ నాయకులు గోపాల్ రెడ్డి, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

ఆరోపణలు నిరూపిస్తే దేనికైనా సిద్ధం

- తీర్మానం లేకుండా ఏ పని చేయలేదు : సొసైటీ చైర్మన్

నవతెలంగాణ-లింగంపేట్



మాట్లాడుతున్న సొసైటీ చైర్మన్ దేవేందర్‌రెడ్డి


లింగం పేట్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లో 73 లక్షల అవినీతి జరిగినట్టు ప్రచారం చేపట్టారని, అవినీతి అక్రమాలు ఎక్కడ జరగలే దని లింగంపేట్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ కూచంపల్లి దేవేందర్ రెడ్డి అన్నారు. బుధవారం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 73 లక్షల రూపాయలు ప్రతిదానికి రికార్డులు బిల్లులు ఉన్నాయని, పాలకవర్గ సభ్యుల తీర్మానం లేకుండా ఇప్పటివరకు ఏ పని చేపట్టలేదని తెలిపారు. కావాలని కొందరు కక్షగట్టుకొని తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని ఆయన ఆగ్రం వ్యక్తం చేశారు. జిల్లా అధికారులు సూచించిన మేరకు మహాజన సభ నిర్వహించి మహాజనసభలో 73 లక్షల రూపాయలకు సంబంధించిన బిల్లులను రైతుల ముందు ఉంచుతా మన్నారు. అవినీతి ఆరోపణలు జరిగినట్టు రుజువు చేస్తే దేనికైనా సిద్ధమని అయినా సవాల్ విసిరారు. ఈ సమావేశంలో సీఈఓ సందీప్ లు ఉన్నారు.

సాధారణ ఎన్నికల తరహాలో గురుకుల కౌన్సిల్ బాడీ ఎలక్షన్స్



విద్యార్థినుల వేలికి సిరా చుక్క

ఓటు హక్కు వినియోగించుకున్న విద్యార్థులు



నవతెలంగాణ-పెద్దకొడప్‌గల్

మండల కేంద్రంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల కళాశాల పాఠశాలల్లో స్కూల్ కౌన్సిల్ బాడీ ఎలక్షన్స్. అసెంబ్లీ ఎన్నికల విధంగా నిర్వహించారు. ఓటింగ్ విధానాన్ని ఆన్‌లైన్ ద్వారా ఏర్పాటు చేసి ఎలక్షన్లను నిర్వహించినట్టు వీటి ఫలితాలు రేపు వెలువరించనున్నట్టు గురుకుల ప్రిన్సిపాల్ నళిని తెలిపారు. విద్యార్థులకు పాఠశాల దశ నుండే ఎలక్షన్ విధానంపై అవగాహన కల్పించడం కోసమే ఈ ఎలక్షన్లు ఏర్పాటు చేస్తున్నట్టు ఈ ఎలక్షన్ ద్వారా విద్యార్థులకు ఎలక్షన్ పట్ల అవగాహన ఉంటుందని తమ ఓటును రాబోయే రోజుల్లో దుర్వినియోగం చేయకుండా వాడుకోవచ్చని తెలిపారు. కార్యక్రమానికి వచ్చిన అతిథులు సర్పంచ్ తిరుమల్ రెడ్డి,ఎస్సై కోనారెడ్డి,ఎన్నికల విధానం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తిరుమలరెడ్డి,ఎస్సై కోనారెడ్డి, ఉపసర్పంచ్ కొండ విట్టల్, విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఉచిత డ్రైవింగ్ లైసెన్స్‌కు అనూహ్య స్పందన

నవతెలంగాణ-ఆర్మూర్



పీయూసీ చైర్మన్, ఎమ్మెల్యే ఆశన్న గారి జీవన్ రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహిస్తున్న డ్రైవింగ్ లైసెన్స్‌కు అన్యోన్య స్పందన లభిస్తుంది. నియోజకవర్గ యువతీ యువకులకు స్వంత ఖర్చులతో ఉచితంగా డ్రైవింగ్ లైసెన్స్ ఇప్పిస్తున్నందున 18 -35 సం., లోపు యువతీ యువకులు పెద్దఎత్తున ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయములో దరఖాస్తులు ఇస్తున్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు పూజా నరేందర్ బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఖాందేష్ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

రేషన్ బియ్యం కోసం క్యూ

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ



జూలై నెల రేషన్ బియ్యం పది రోజుల తరువాత వచ్చాయి. రేషన్ బియ్యం కోసం నగరంలోని కట్టమైసమ్మ గుడి ప్రాంతంలో దుబ్బ రోడ్డులో లబ్దిదారులు వరుస కట్టారు.

కామన్ స్కూల్ విద్యావిధానాన్ని ప్రవేశపెట్టాలి

- ఫీజుల నియంత్రణ చట్టాన్ని తీసుకురావాలి
- ఫీజు రీయింబర్స్మెంట్, మెస్, స్కాలర్షిప్ బకాయిలను విడుదల చేయాలి
- వామపక్ష విద్యార్థి సంఘాల నాయకులు
- విద్యాసంస్థల బంద్ విజయవంతం

నవతెలంగాణ-విలేకరులు

బోధన్‌టౌన్:కొట్లాడి సాధించుకున్న తెలంగాణలో రాష్ట్రంలో కేసిఆర్ ప్రభుత్వం ప్రభుత్వవిద్య ప్రమాణాలను నిర్వీర్యం చేస్తూ, ప్రైవేటు, కార్పొరేట్ సంస్థలకు ఎర్ర తివాచి పరుస్తుందని దానికి నిరసనగా బుధవారంవామపక్ష విద్యార్థి సంఘాల రాష్ట్ర పిలుపులో భాగంగా బోధన్ డివిజన్లో ప్రభుత్వ ప్రైవేటు విద్యాసంస్థలను బంద్ చేయించారు. ఈ సందర్భంగా ఏఐఎస్‌బి జిల్లా అధ్యక్షుడు నాగరాజు, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షురాలు అంజలీ మాట్లాడుతూ... కేసీఆర్ శ్రీ చైతన్య నారాయణ కాలేజీలను స్కూళ్లను ప్రభుత్వ పరం చేస్తామని ప్రగల్బాలు పలికి నేడు వాటికి ఎర్ర తివాచి పరచడం సిగ్గుచేటన్నారు. వాటిని ప్రభుత్వ పరం చేసుకోవాలని డిమాండ్ చేశారు. ఫీజుల నియంత్రణ చట్టాన్ని తీసుకురావాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ పాఠశాల, కళాశాలలో టీచింగ్,నాన్ టీచింగ్ పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ప్రతి ప్రభుత్వ పాఠశాలను మన ఊరు-మనబడి పథకంలో చేర్చాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో ప్రభుత్వ అధికారుల, ఉద్యోగులు, మంత్రులు, ఎమ్మెల్యే ఎంపీల, ఎమ్మెల్సీల పిల్లలు చదివే విధంగా కామన్ స్కూల్ విద్యా విధానం అమలయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. వర్షపు నీటితో మునిగిపోతున్న ప్రభుత్వ పాఠశాల, కళాశాల అన్నింటిని నూతన భవనాలు, మైదానాలు ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పిడిఎస్‌యు జిల్లా అధ్యక్షుడు గౌతమ్ కుమార్ ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు విఘ్నేష్, ఎఐఎఫ్‌డీ జిల్లా కన్వీనర్ మోసిన్, ఎస్ఎఫ్ఐ విఘ్నేష్ , ఎస్ఐఎఫ్ బోధన్ డివిజన్ కన్వీనర్ సాయికుమార్, రాజన్న, గంగ ప్రసాద్, శివ, అక్షయ్,శివ, తదితరులు పాల్గొన్నారు.



బోధన్‌టౌన్‌లో..

పేద విద్యార్థులకు చదువును దూరం చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వ తీరుకు నిరసనగా వామపక్ష విద్యార్థి నాయకులు రోడ్డుపై బైఠాయించి చదువుకుంటూ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా యుఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సంజయ్ తల్లారే మాట్లాడుతూ...సంక్షేమ హాస్టల్స్, గురుకుల పాఠశాలలు, మోడల్ స్కూళ్లకు వెంటనే పక్కగా భవనాలు నిర్మించాలన్నారు. స్కాలర్‌సిప్, ఫీజురీయింబర్స్ మెంట్ విడుదల చేయాలని, జూనియర్ కళాశాలల్లో మధ్యాహ్నం భోజనం పథకాన్ని అమలు చేయాలని డిమాండ్‌చేశారు.

కోటగిరి:ఇంటర్ కళాశాలలో పాఠశాలల్లో స్కావెంజర్లను నియమించాలని, డీఈఓలు, ఎంఈఓలను నియమించాలని డిమాండ్ చేశారు. టీచింగ్, నాన్ టీచింగ్ పోస్టులను భర్తీ చేయాలని వామపక్ష విద్యార్థి సంఘాల నాయకులు అన్నారు. కోటగిరి ప్రభుత్వ కళాశాల విద్యార్థులకు కాలేజ్ హాస్టల్ నిర్మించాలని డిఐఇఓ రఘు రాజ్‌కు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు రాచకొండ విగ్నేష్, ఏఎఫ్డిఎస్ జిల్లా కన్వీనర్ ఎండి మోసిన్, పిడిఎస్యు జిల్లా కార్యవర్గ సభ్యులు సాయినాథ్, ప్రశాంత్ తదితర నాయకులు పాల్గొన్నారు.

ఆర్మూర్:విద్యారంగ సమస్యల పరిష్కారంకోసం ఆర్మూర్, బాల్కొండ, ముప్కాల్‌లో వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో చేపట్టిన కళాశాలలు, ప్రభుత్వ ఉన్నత పాఠశాల బంద్‌ను బుధవారం విజయవంతం చేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు సిద్ధాల, నాగరాజు , పిడిఎస్యు జిల్లా అధ్యక్షులు ఎం నరేందర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కేజీ టు పీజీ ఉచిత విద్య అందించాలని, పెండింగ్లో ఉన్న 5,100 కోట్ల రూపాయల స్కాలర్షిప్స్ తక్షణమే విడుదల చేయాలని, సంక్షేమ హాస్టళ్ళలో చదువుకునే విద్యార్థులకు మెస్ కాస్మోటిక్ చార్జీలు పెంచాలని, ప్రైవేట్, కార్పోరేట్ విద్యాసంస్థల ఫీజుల దోపిడీని అరికట్టాల నీ అన్నారు. విద్యారంగంలో ఖాళీగా ఉన్న 25 వేల ఉపాధ్యాయ పోస్టులను తక్షణమే భర్తీ చేయాలని, రాష్ట్రవ్యాప్తంగా రెగ్యులర్ డిఈఓలను, ఎంఈఓను, పారిశుద్ధ్య సిబ్బందిని నియమించాలని డిమాండ్ చేశారు. పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకానికి బడ్జెట్ కేటాయింపులు పెంచాలని, ప్రభుత్వ యూనివర్సిటీల్లో, డిగ్రీ, జూనియర్ కళాశాలల్లో ఖాళీగా ఉన్న టీచింగ్, నాన్ టీచింగ్ పోస్టులను భర్తీ చేయాల నీ అన్నారు. ప్రైవేటు యూనివర్సిటీల చట్టాన్ని రద్దు చేయాలని, ప్రభుత్వ యూనివర్సిటీల స్వయం ప్రతిపత్తిని కాపాడాలని ప్రభుత్వ బడుల్లో పాఠ్య పుస్తకాలు, యూనిఫామ్లను వెంటనే అందించాలని, నూతన జాతీయ విద్యా విధానం - 2020 రద్దుకై తీర్మానం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు కార్యక్రమంలో పిడిఎస్‌యూ ఏరియా నాయకులు ప్రిన్స్, ఎస్ఎఫ్ఐ అధ్యక్షులు జోహార్ సింగ్, పిడిఎస్ ఏరియా అధ్యక్షులుఅనిల్ కుమార్ ,, సిద్దు బాలు అభిరామ్, అక్షయ్, సూర్య ప్రకాష్, బాలకృష్ణ , శ్రావణ్, అభిలాష్ ,అరవింద్ తదితరులు పాల్గొన్నారు.



ఆర్మూర్‌లో..

డిచ్‌పల్లి:ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి కోమిరే శ్రీశైలం మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే విద్యా వ్యవస్థకు అధిక ప్రాధాన్యత కల్పిస్తామని కేసీఆర్ ప్రభుత్వం ప్రగల్బాలు పలికి విద్యావ్యవస్థను నిర్వీర్యం చేయడం దారుణమని మండిపడ్డారు. డిచ్ పల్లి మండల కేంద్రంలోని ఘన్ పూర్ గ్రామంలోని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలు, కళాశాలలను బంద్ చేయించారు. విద్యారంగాన్ని కెసిఆర్ ప్రభుత్వం నిర్వీర్యం చేస్తే పుట్టగతులు ఉండవని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ తెలంగాణ యూనివర్సిటీ ఉపాధ్యక్షులు వెంకటేశ్, నాయకులు విజయ్ తదితర నాయకులు పాల్గొన్నారు.

మహిళ సంఘాలకు వడ్డీ రాయితీ అందజేత



వడ్డీరాయితీ చెక్కును అందజేస్తున్న జడ్పీటీసీ

నవతెలంగాణ-భీంగల్

మండలంలోని పురాణిపేట్ గ్రామంలోని మహిళ సంఘలకు వడ్డీ రాయితీ చెక్కులను జెడ్పీటీసి చౌట్‌పల్లి రవి చేతుల మీదుగా బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా జెడ్పీటీసి మాట్లాడారు మహిళ సంఘల సభ్యులు ప్రభుత్వం అందజేస్తున్న రాయితీ రుణాలను సద్వినియోగం చేసుకొని ఆర్థిక ప్రగతిని సాదించాలని తెలిపారు. కార్యక్రమంలో ఏపియం కుంట శ్రీనివాస్, సర్పంచ్ తోట శంకర్, యంపిటీసి సాయి, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు నర్సయ్య, సీసీలు నరేష్, సొసైటీ డైరెక్టర్ దేవెందర్‌గౌడ్ పాల్గొన్నారు

ఆర్టీసీ అభివృద్ధికి సహకరించాలి



మాట్లాడుతున్న అధికారి రవీందర్

నవతెలంగాణ-ఏర్గట్ల

గ్రామాల్లోని ప్రజలు ప్రైవేట్ వాహనాల్లో కాకుండా ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించి సంస్థ అభివృద్ధికి పాటుపడాలని మెట్ పల్లి ఆర్టీసీ బస్ విలేజ్ ఆఫీసర్ ఎం.రవీందర్ అన్నారు. బుధవారం నాగేంద్ర నగర్ గ్రామంలో పర్యటించి ప్రజలతో మాట్లాడుతూ... ఆర్టీసీ బస్సులను పెళ్ళిలకు, శుభకార్యాలకు, విహారయాత్రలకు అతి తక్కువ ధరలతో అద్దె ప్రాతిపదికన పంపుతామని తెలిపారు. ప్రైవేట్ వాహనాలతో పోల్చుకుంటే ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించడం భద్రతగా ఉంటుందని అన్నారు. వికలాంగులకు, విద్యార్థులకు బస్ పాస్‌ల గురించి వివరించారు. ప్రజలకు ఏమైనా సమస్యలు ఉంటే ఫోన్ ద్వారా తెలపాలని,సమస్యలను డిఎం దృష్టికి తీసుకెళ్ళి పరిష్కరిస్తామని అన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ మంజుల బాలాజీ గౌడ్,గ్రామప్రజలు పాల్గొన్నారు.

శేష జీవితం ఆనందంగా గడపాలి



నవతెలంగాణ-మాక్లూర్

మండలంలోని ప్రాథమిక పశువైద్య కేంద్రం ఆఫీస్ సబార్డినేట్ పనిచేస్తున్న అర్. పార్వతి ఉద్యగ విరమణ కార్యక్రమంలో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా డా. కిరణ దేజ్ పాండే, డా. ఉమానుసహర్ ఆధ్వర్యంలో సన్మానం చేశారు. ఈ కార్యక్రమానికి జిల్లా పశువైద్యగి పశు సంవర్ధక శాఖ అధికారి డా. జగన్నాథ చారి, ఏడి బాలింగ్ అహ్మద్ పాల్గొని సబార్డినెట్ పార్వతీ శేషజీవితం సుఖ సంతోషాలతో. ఆయురారోగ్యాలతో ఉండాలనీ కోరారు. కార్యక్రమంలో డా. బస్వారెడ్డి, డా. హన్మంత్ రెడ్డి, పివిసి డిచ్ పల్లి గోపికృష్ణ, ఆఫీస్ మేనేజర్ కీర్తి రాజ్, డివిఏఎచ్డి ఆఫీస్ మినిస్టిరియర్ స్టాఫ్, మండల పగువైద్యసిబ్బంది. వినిత, గంగజమున, అహ్మద్ షాషా, ఆఫీస్ సబార్డినేట్స్ శ్రీనివాస్, సజ్జద్, గోపాల మిత్రులు సుధీర్, బేగ్, బంధుమిత్రులుపాల్గొన్నారు.

పంటల వివరాలు నమోదు చేయాలి

నవతెలంగాణ-మోర్తాడ్



మండలంలోని గ్రామాలలో రైతు పండిస్తున్న పంట వివరాలను ఆన్లైన్లో నమోదు చేయాలని భీమ్‌గల్ డివిజన్ ఏడిఏ మల్లయ్య అన్నారు. మండలంలోని తిమ్మాపూర్ గ్రామంలో మొక్కజొన్న, సోయాబీన్ పసుపు పంటలను బుధవారం పరిశీలించారు. సర్వే నెంబర్ల వారిగా, నూతన పాస్‌బుక్ పొందిన రైతు వివరాలతో పాటు పంట వివరాలను పూర్తిగా ఆన్లైన్లో నమోదు చేయాలని అన్నారు. 18. 6. 2023 పట్టా పాస్ బుక్ పొందిన రైతులు రైతు బీమా కోసం దరఖాస్తు చేసుకోవాలని రైతులకు సూచించారు. కార్యక్రమంలో ఏఈఓ శ్రీలత, రైతులు పాల్గొన్నారు.

కేసీఆర్ దిష్టిబొమ్మ దహనం

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

మండలకేంద్రంలోని సబ్ స్టేషన్ వద్ద కేసీఆర్ దిష్టి బొమ్మ దహనం చేసినట్టు యువజన విభాగం మండల అధ్యక్షుడు వినోద్ తెలిపారు. రేవంత్ రెడ్డి మాటలను వక్రీకరిచడాన్ని ఖండిస్తున్నామని అన్నారు. కార్యక్రమంలో జిల్లా సెక్యూరిటీ లక్ష్మణ్, మండల మైనార్టీ అధ్యక్షులు సైకిల్ టాక్స్ అక్బర్, రూరల్ నియోజక వర్గ ఎస్టి సేల్ యూత్ ప్రసెడింట్ పీర్ సింగ్ , మైనార్టీ వైస్ ప్రసిడెంట్ రేహమత్ అలీ, వైస్ ప్రెసిడెంట్ సుధీర్, గాన్య తండా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షలు. సీనియర్ నాయకులు సుంకరి శ్రీనివాస్, జక్రన్ పల్లి మైనార్టీ యూత్ అధ్యక్షుడు షాదుల్లా సాయికుమార్, తదితరులు పాల్గొన్నారు.

చేపల పెంపకంతో మత్స్యకారుల అభివృద్ధి

- మత్స్యకారులు సంఘం ఏర్పాటు చేసుకోవాలి
- లైసెన్స్ దారులకు సబ్సిడి బ్యాంకు రుణాలు
- ప్రయివేటు మత్స్యకారులకు సైతం అవకాశం
- మత్స్య సంపద కమిషనర్ లచ్చిరామ్ బుక్య

నవతెలంగాణ-మెండోర

మత్స్యకారులు మత్స్య రైతు ఉత్పత్తి సంఘాలు ఏర్పాటు చేసుకుని కేజ్ కల్చర్ చేపల పెంపకం ద్వారా అధిక లాభాలు పొందవచ్చని మత్స్య సంపద కమిషనర్ లచ్చిరామ్ బుక్య అన్నారు. శ్రీరాంసాగర్ ప్రాజెక్టు పోచంపాడ్‌లో మత్స్యశాఖజిల్లా అధికారుల ఆధ్వర్యంలో కేజ్ కల్చర్ చేపల పెంపకంపై నిజామాబాద్ నిర్మల్ జిల్లాల లైసెన్సు మత్సకారులకు అవగాహన సదస్సు బుధవారం నిర్వహించారు. ఈ సమావేశానికి మత్స్య ---సంపద కమిషనర్ లచ్చిరామ్ బుక్య ముఖ్య అథితులు గా హాజరై మాట్లాడారు. మత్స్యకారులకు ప్రభుత్వం నూతన టెక్నాలజీతో ఏర్పాటు చేసిన కేజ్ కల్చర్ చేపల పెంపకంను వినియోగించుకోవాలని అన్నారు. శ్రీరాంసాగర్ రిజర్వయిర్‌లో చేపల వేటాడాలంటే మత్స్య సహకార సంఘంలో సభ్యత్వం ఉండాల న్నారు. తక్కువ విస్తీర్ణంలో ఎక్కువ చేపలను ఉత్పత్తి చేయడమే దీని ప్రత్యేకత అన్నారు. ప్రస్తుతం కేజ్ కల్చర్ కొత్త టెక్నాలజీతో ఏర్పాటుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. రాష్ట్రంలో 4300 మత్స్యసహకార సంఘాలను ఏర్పాటు చేశామన్నారు. అందులో మహిళ రైతులవి 800 సంఘాలు ఉన్నాయని అన్నారు. రాష్ట్రంలో 400 నుంచి 500 కేజ్‌లను నిర్మించే అవకాశం ఉందన్నారు. సంఘాల గ్రూపుతో కాని వ్యక్తిగతంగా కూడా కేజ్‌కల్చర్‌లకు ప్రభుత్వం సబ్సీడీ అందిస్తుందన్నారు. మత్స్యకారులు చేపల వేటాడడంతోపాటు , చేపలను స్వయంగా పెంచాలన్నదే ప్రభుత్వం లక్ష్యమని, దీంతో మత్స్యకారులకు ఆదాయం పెరుగుతుందని అన్నారు. గతేడాది రాష్ట్రంలో వేటకు వెళ్లే 200 మంది మత్స్యకారులు మృతిచెందారన్నారు. వారందరికి శాఖ మంత్రి ప్రమాద భీమాను అందించినట్లు తెలిపారు. మత్స్యకారులకు ఆటోలు, సంచార వాహనాలు అందుబాటులో ఉన్నాయని, వాహనాలకోసం దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. సమావేశం అనంతరం మత్స్యకారుల సందేహాలను నివృత్తి చేసి ప్రయోగాత్మకంగా కేజ్ కల్చర్ చేపల పెంపకంపై అవగాహన కల్పించారు. సమావేశంలో మత్స్యశాఖ జాయింట్ డైరెక్టర్ కృష్ణ, నిజామబాద్, నిర్మల్ జిల్లాల ఏడీలు రాజానర్సయ్య , నరసింహరావు ,శ్రీనివాస్ రావు , చంద్రశేఖర్ , ప్రవీణ్ , మత్స్యకారులు , తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న లచ్చిరామ్ బుక్య

సమ్మె విచ్చిన్నానికి యత్నిస్తే సహించేది లేదు

- ఏడోరోజు జీపీ కార్మికుల సమ్మె

నవతెలంగాణ-విలేకరులు

రెంజల్:గ్రామపంచాయతీ కార్మికుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చొరవ చూపాలని, సమ్మె విచ్చిన్నానికి పాల్పడితే సహించేది లేదని సిఐటియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు శంకర్ గౌడ్, నూర్జహాన్ స్పష్టం చేశారు. తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మండల పరిషత్ కార్యాలయం ఎదుట ఏడు రోజులుగా చేస్తున్న కార్మికుల సమ్మెలో ఆమె బుధవారం పాల్గొని మాట్లాడారు. జూన్ నెలలో రాష్ట్ర ప్రభుత్వానికి 14 డిమాండ్లతో కూడిన నోటీసులు ఇవ్వగా కనీసం చర్చించడానికి ప్రభుత్వాన్ని గాని మంత్రి గాని తీరికలేకుండా పోయిందని అన్నారు. ధరలకు అనుగుణంగా కార్మికుల వేతనాలు పెంచాలని వారన్నారు. గ్రామాలను పరిశుభ్రం చేయడంలో కీలక పాత్ర పోషిస్తున్న కార్మికులకు పీఎఫ్, ఈఎస్ఐ, ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం మల్టీపర్పస్ విధానాన్ని ప్రవేశపెట్టి కార్మికుల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని తెలిపారు. కార్మికుల సమ్మెను విచ్ఛిన్నం చేయడానికి ప్రభుత్వం పోటీ కార్మికులను తీసుకువచ్చేందుకు ప్రయత్నిస్తే సహించేది లేదని హెచ్చరించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఫస్యుద్దీన్, కార్యదర్శి బి. సాయిలు, లాలు, సాయిలు, సాయన్న ,సాయమ్మ, సునీత, పోచయ్య, చిన్న సాయి, పెద్ద లాలు, బాలమణి, అక్తర్, తదితరులు పాల్గొన్నారు.

జీపీ కార్మికులకు మోహన్ రెడ్డి సంఘీభావం

నవీపేట్: మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ సిబ్బంది నిర్వహిస్తున్న సమ్మెకు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మోహన్ రెడ్డి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...రాష్ట్రంలో కార్మికులు చాలీచాలని వేతనాలతో కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని, రాష్ట్ర ప్రభుత్వం మొండి వైఖరి మానుకొని సమస్యలను పరిష్కరించి కార్మికులను ఆదుకోవాలని అన్నారు. కార్మికుల సమస్యలను జిల్లా కలెక్టర్ దష్టికి తీసుకెళ్లి కలెక్టర్ ద్వారా ప్రభుత్వానికి విన్నవించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు ముప్వ నాగేశ్వరరావు, ఆనంద్,సత్యం రెడ్డి, బాలగంగాధర్, రమణారావు తదితరులు పాల్గొన్నారు.

డిచ్‌పల్లి:తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 12,769 గ్రామపంచాయతీలలో 50వేల మందికి పైగా పంచాయతీ కార్మికులు పనిచేస్తున్నారని వీరిని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దగా చేస్తూ కపట ప్రేమను చూపిస్తూ పంచాయతీ కార్మికులచే వెట్టి చాకిరి చేయిస్తూ వారి శ్రమను దోస్తున్నరని ఐఎఫ్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి సుధాకర్ అన్నారు. డిచ్ పల్లి మండల కేంద్రంలోని సమ్మె శిబిరారంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్మికుడు మరణిస్తే మట్టి ఖర్చుల కింద కనీసం 30 వేల రూపాయలు దహన సంస్కారాలకు అందించాలని పేర్కొన్నారు. ప్రమాదంలో మరణించిన కార్మికుల కుటుంబానికి 20 లక్షలు నష్ట పరిహారం అందించాలని, పంచాయితీ కార్మికులకు దళిత బంధు, డబల్ బెడ్ రూమ్ ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఇకనైనా కార్మిక సంఘాల జేఏసీ నాయకులతో చర్చలు జరిపి సమస్యను పరిష్కరించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు లేకుంటే ఉద్యమాన్ని ఉదతం చేస్తామని ఆయన హెచ్చరించారు. కార్యక్రమంలో జేఏసీ నాయకులు, సిఐటియూ మండల అధ్యక్షులు మ్యాదరి గంగారాం, మురళి, కిషన్, గంగాధర్, సుప్రియ, కార్మికులు ముత్తన్న, గంగాధర్, భూమయ్య, రవి, రాజేందర్, అశోక్, దుర్గా సుజాత తదితరులు పాల్గొన్నారు.

సిఐటీయు ఆధ్వర్యంలో భిక్షాటన

కోటగిరి:మండల కేంద్రంలో వారాంతపు సంతలో పంచాయతీ కార్మికులు సిఐటీయు నాయకులు నన్నేసాబ్ ఆధర్వంలో భిక్షాటన చేసి నిరసన తెలియజేశారు ప్రభుత్వం వారి న్యాయమైన డిమాండ్ నెరవేర్చాలని నన్నే సాబ్ పేర్కొన్నారు

ఎడపల్లి: మండల కేంద్రంలోని పంచాయతీ పారిశుద్ధ కార్మికుల నిరవధిక సమ్మెకు బోధన్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కెప్టెన్ కరుణాకర్ రెడ్డితో పాటు ఆ పార్టీ సీనియర్ నాయకులు యువకులు మద్దతు పలికారు. అధికార పార్టీ పారిశుద్ధ కార్మికులపట్ల చిన్న చూపు చూస్తుందని కెప్టెన్ కరుణాకర్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామాలను పరిశుభ్రంగా ఉంచే కార్మికులను సీఎం కేసీఆర్ పట్టించుకోకపోవడం శోచనీయమని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు భాస్కర్ రాజ్ నాగం రాజశేఖర్ బుడ్డ పోశెట్టి సున్నపుడే అన్న లతోపాటు బోధన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఖాజా మోహన్ ఉద్దీన్, నిజామాబాద్ కామారెడ్డి ఉమ్మడి జిల్లాల జేఏసీ చైర్మన్ జంగం గంగాధర్‌తో పాటు నాయకులు గంగరాజు కుంట సంతోష్ శ్రీనివాస్ స్వామి రాజు పాల్గొన్నారు.మండల గ్రామపంచాయతీ అర్ధనగ్న ప్రదర్శన నిర్వహించారు. గ్రామ పంచాయతీ కార్మిక సంఘాల జేఏసీ నాయకులు బి. మల్లేష్, జంగం గంగాధర్ మాట్లాడుతూ.. గ్రామపంచాయతీ సిబ్బందిని పర్మినెంట్ చేయాలని, జీవో నెం. 60 ప్రకారం వేతనాలు పెంచాలని, ప్రభుత్వం ప్రత్యేక బడ్జెట్ కేటాయించి వేతనాలు ఇవ్వాలని, మల్టీపర్పస్ విధానం రద్దు చేయాలని, కారోబార్, బిల్ కలెక్టర్లను సహాయ కార్యదర్శిగా నియమించాలని, కార్మికుల వేతన బకాయిలను చెల్లించి, పీఎఫ్ ఈఎస్ఐ, ఇన్సూరెన్స్ సౌకర్యాలను కల్పించాలని డిమాండ్ చేశారు.

జక్రాన్‌పల్లి:గ్రామపంచాయతి ఉద్యోగ, కార్మికుల వేతనాలు పెంచి పర్మనెంట్ చేయాలని, రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడం సరికాదని, వెంటనే జేఏసీతో చర్చలు జరిపి వారి న్యాయమైన సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఐఎఫ్టియు నిజామాబాద్ జిల్లా కమిటీ అధ్యక్ష కార్యదర్శులు భూమన్న, దాసులు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. మండల కేంద్రంలో ఐఎఫ్టియు జిల్లా కమిటీ సమావేశం భూమన్న అధ్యక్షతన నిర్వహించారు. అనంతరం ఈ తీర్మానాలను ఏకగ్రీవం చేశారు. రాష్ట్రంలో 12,769 గ్రామపంచాయతీలో పనిచేస్తున్న ఉద్యోగ కార్మికులందరి వేతనాలు 11వ పీఆర్సి జీవో నెంబర్ 60 ప్రకారం సఫాయి కార్మికులకు 15600, కారోబార్, బిల్ కలెక్టర్, డ్రైవర్లకు 19500 రూపాయలు వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ తీర్మానించారు. ప్రభుత్వం కార్మికులను ఒత్తిడి చేయడం మానుకొని జేఏసీతో చర్చలు జరిపి సమ్మె నివారణకు చర్యలు చేపట్టాలని కోరుతూ కమిటీ తీర్మానించిందని వారు తెలిపారు. నరేంద్ర మోడీ కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా కార్మిక సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో ఈనెల 21న నిజామాబాద్ ప్రెస్ క్లబ్‌లో జరిగే జిల్లా సదస్సును జయప్రదం చేయాలని కోరారు. సమావేశంలో ఐఎఫ్టియు నిజామాబాద్ జిల్లా ఉపాధ్యక్షులు సూర్య శివాజీ, జెల్లా మురళి, ఎండి కాజా మొయినుద్దీన్ కార్యదర్శులు శివకుమార్, జేపీ గంగాధర్ కోశాధికారి డి. పోశెట్టి, నాయకులు భారతి, భానుచందర్, రాజు, తదితరులు పాల్గొన్నారు.



రెంజల్ : నినాదాలు చేస్తున్న నాయకులు, కార్మికులు



ఎడపల్లి : మద్దతు తెలుపుతున్న కాంగ్రెస్ నాయకులు



జక్రాన్‌పల్లి : మాట్లాడుతున్న నాయకులు



నవీపేట్ : మాట్లాడుతున్న వడ్డీమోహన్‌రెడ్డి



కోటగిరి : భిక్షాటన చేస్తున్న కార్మికులు

ఆరోగ్యం విషయంలో అశ్రద్ధ సరికాదు

నవతెలంగాణ-నిజామాబాద్‌రూరల్

ఆరోగ్యం విషయంలో అశ్రద్ధ మంచిది కాదని ప్రముఖ గైనకాలజి వైద్యురాలు అంకం భానుప్రియ అన్నారు. ఆరోగ్యం గురించి ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని ఆమె సూచించారు. లయన్స్ క్లబ్ ఆఫ్ తెలంగాణ, లయన్స్ క్లబ్ ఆఫ్ ఇందూర్ సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం నిజామాబాద్ మండలం గుండారం జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలలో ఆరోగ్య అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డాక్టర్ అంకం భానుప్రియ హాజరై మాట్లాడారు. ఆరోగ్యమే మహాభాగ్యమని,.ఎలాంటి అనారోగ్య సమస్య వచ్చినా సొంత వైద్యం చేసుకోకుండా వైద్యులను సంప్రదించాలన్నారు. మహిళలను రక్తహీనత సమస్య వేధిస్తుందని, పౌష్టికాహారం తీసుకోవడం ద్వారా ఈ సమస్యను అధిగమించవచ్చని పేర్కొన్నారు విద్యార్థినిల సందేహాలను డాక్టర్ భానుప్రియ నివృత్తి చేశారు. అనంతరం విద్యార్థినీలకు మాతృశ్రీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సానిటరి ప్యాడ్స్, ఇంటిమేట్ వాష్ బాటిళ్ళు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు అహల్యతెలుగు ఉపాధ్యాయులు కాసర్ల నరేష్, లయన్స్ క్లబ్ ఆఫ్ తెలంగాణ అధ్యక్షులు ధర్మేందర్ పటేల్,లయన్స్ క్లబ్ ఆఫ్ ఇందూర్ అధ్యక్ష కార్యదర్శులు జిల్కర్ విజయానంద్,చింతల గంగాదాస్, తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులకు మందులు అందజేస్తున్న వైద్యులు

కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటాం

- బీజేపీ నాయకులు ధనపాల్ సూర్యనారాయణగుప్త


కిషన్‌రెడ్డికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న ధన్‌పాల్

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ

బిజెపి రాష్ట్ర కార్యాలయంలో నూతన రాష్ట్ర అధ్యక్షుడు గంగాపురం కిషన్ రెడ్డి, జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ, ఎన్నికల కమిటీ చైర్మన్ ఈటెల రాజేందర్, శాసనసభ్యులు మాధవనైన రఘునందన్ రావు, రాష్ట్ర ప్రధాన అధికారులను బీజేపీ నాయకులు ధన్‌పాల్ సూర్యనారాయణ బుధవారం మర్యాద పూర్వకంగా కలిశారు. రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డితో ముచ్చటించారు. అనంతరం మీడియాతో ధన్‌పాల్ మాట్లాడుతూ రాబోయే రోజుల్లో పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కిషన్ రెడ్డి సూచించారన్నారు. బూత్‌స్థాయి వరకు కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో అర్బన్ నియోజకవర్గ నాయకులు పోతన్‌కర్ లక్ష్మీనారాయణ, పంచరెడ్డి లింగం, నాగోల్ల లక్ష్మీనారాయణ, మాస్టర్ శంకర్, ఎర్రం సుధీర్, ఇప్పకాయల కిషోర్, గోపిడి వినోద్ రెడ్డి, బంటు రాము, శ్రీధర్, బురుగుల వినోద్, మండల అధ్యక్షులు గడ్డం రాజు, రోషన్ లాల్ బోర, సీనియర్ నాయకులు కుమార్, కార్పొరేటర్లు పాల్గొన్నారు.

పాఠశాలలో బోనాల ఉత్సవాలు


బోనాల ఉత్సవాల్లో విద్యార్థులు

నవతెలంగాణ-ఆర్మూర్

బాల్కొండ మండల కేంద్రంలోని కృష్ణవేణి పాఠశాలలో బుధవారం ఘనంగా బోనాల ఉత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల నుంచి మహాలక్ష్మి ఆలయం, నల్లపోచమ్మ, పెద్దపోచమ్మ, ఐదుచేతుల పోచమ్మ, మహంకాళికి విద్యార్థిని విద్యార్థులు బోనాలు సమర్పించారు. విద్యార్థులు చేసిన పోతారాజుల వేషాలు స్థానిక ప్రజలను ఎంతగానో ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ విజయకర్తన్ పాఠశాల సూపర్ వైజర్, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

రోడ్డు విస్తరణ పనుల్లో లోపాలు

- బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏలేటి మల్లికార్జున రెడ్డి


పనులు పరిశీలించి మాట్లాడుతున్న మల్లిఖార్జున్‌రెడ్డి

నవతెలంగాణ-ముప్కాల్

ముప్కాల్ రోడ్డు వెడల్పు పనుల్లో జాప్యం జరుగుతోందని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏలేటి మల్లికార్జున రెడ్డి అన్నారు. బుధవారం స్థానిక నాయకులు, గ్రామస్తులతో కలిసి రోడ్డు వెడల్పు పనులను పరిశీలించారు. రోడ్డు వెడల్పు పనుల్లో ముందుగా రోడ్డు విస్తరణ పనులు పూర్తయిన తర్వాత రోడ్డు మధ్యలో డివైడర్ ను ఏర్పాటు చేయాలని అన్నారు. అలా కాకుండా ముందుగా డివైడర్ పనులు మొదలు పెట్టడం విడ్డూరంగా ఉందన్నారు. మరోవైపు విద్యుత్ స్తంభాల పనుల్లో కూడా లోపాలను ఎత్తిచూపారు.

డ్రైనేజీ వ్యవస్థ నిర్మాణం పట్ల స్థానిక గ్రామస్తులు సైతం ఆగ్రహంతో ఉన్నారన్నారు. అధికారులు తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు నిమ్మల శ్రీనివాస్, మండల నాయకులు ముస్కు నర్సయ్య, గడ్డం సంతోష్ రెడ్డి, మెడికల్ విక్రమ్, చిల్క దినేష్, నాయకుడు సంతోష్, మ్యాక నర్సయ్య, సాగర్, గంగా సాయన్న, భూమేశ్వర్, ప్రశాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

'పాలకంకులు' పుస్తకం ఎంపిక

నవతెలంగాణ-కంఠేశ్వర్

జ్ఞానపీఠ అవార్డు గ్రహీత డా.సి.నారాయణ రెడ్డి నెలకొల్పిన ప్రతిష్ఠాత్మక సుశీలానారాయణరెడ్డి ట్రస్టు, వారి ముద్రణకు మాదస్త ప్రణవి రచించిన పాలకంకులు కవితాసంపుటి ఎంపికైందని ట్రస్టు కార్యదర్శి డా.జె.చెన్నయ్య తెలిపారు. ఈ ట్రస్టు ప్రతిసంవత్సరం కొత్తకవయిత్రులను ప్రోత్సహించాలనే ఆశయం వారు రాసిన తొలిపుస్తకాలను ముద్రణకు ఆహ్వానిస్తారు. వచ్చిన వాటిని పరిశీలించి కమిటీ అందులో నుండి మంచికవితాసంపుటను ఎంపిక చేస్తారు. 2023 సంవత్సరానికి రాష్ట్రవ్యాప్తంగా వచ్చిన 40 పుస్తకాల నుండి పదింటిని ఎంపికచేసారు. దీనిలో జిల్లా యువ కవయిత్రి మాదస్తప్రణవి రాసిన పాలకంకులు ఒకటి. ఈ పుస్తకం ముద్రణ ఖర్చులన్నీ ట్రస్టు భరించి, పుస్తకాన్ని సభలో ఆవిష్కరించి, కవయిత్రికి పుస్తకాలు అందజేస్తారు. పాలకంకులు పుస్తకం ఆవిష్కరణసభ ఈ నెల 27న తెలంగాణ సారస్వతపరిషత్‌లో రాష్ట్ర ఆరోగ్యశాఖామంత్రి హరీశ్ రావు చేతుల మీదుగా జరుగనున్నది. ఈ సందర్భంగా మాదస్త ప్రణవిని జిల్లా కవులు వి.పి.చందన్ రావు, పంచరెడ్డి లక్ష్మణ, ఘనపురం దేవేందర్ ,డా.కాసర్ల నరేశ్ రావు, డా.శారద,తిరుమల ఆర్య, డా.పింగళి, జనగామ చంద్రశేఖర శర్మ, సాయిప్రసాద్, రమణాచారి, అభినందించారు.

డివైడర్ మధ్యలో మొక్కలు.


మొక్కలు నాటుతున్న సిబ్బంది

నవతెలంగాణ-ముప్కాల్

'ఆజాదీ కా అమృత్ మహోత్సవ్' కార్యక్రమంలో భాగంగా బుధవారం ముప్కాల్ 44వ నంబర్ జాతీయ రహదారి బైపాస్ వద్ద మొక్కలను నాటారు. రోడ్డు డివైడర్ మధ్యలో రోడ్డుకి ఇరువైపుల మొక్కలను నాటినట్లు ప్రాజెక్ట్ మేనేజర్ శ్రీ ప్రణయ చందర్ తెలిపారు. కార్యక్రమంలో ప్రాజెక్ట్ మేనేజర్ శ్రీ ప్రణయ చందర్, అవినాష్ రెడ్డి, బడుగు స్వామి, పెట్రోలింగ్, అంబులెన్స్ సిబ్బంది, కార్మికులు పాల్గొన్నారు.

హైదరాబాద్ ధర్నాలో జిల్లాపెన్షనర్‌లు


ప్లకార్డులు ప్రదర్శిస్తున్న పెన్షనర్‌లు

నవతెలంగాణ-కంఠేశ్వర్

హైదరాబాదులోని ఇందిరాపార్క్ వద్ద జరిగిన పెన్షనర్ల జేఏసీ మహాధర్నాలో బుధవారం నిజామాబాద్ జిల్లా నుండి అత్యధిక పెన్షనర్లు, తెలంగాణ ఆల్ పెన్షనర్స్, రిటైర్డ్ పర్సన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పాల్గొన్నారు. ముఖ్యంగా ఇంటీరియర్ రిలీఫ్ తో పాటుగా పిఆర్సిని జులై 23 నుండి అమలు చేయాలని, పెండింగ్ డీఏలను మంజూరు చేయాలని, నగదు రహిత వైద్యాన్ని అన్ని ప్రైవేట్ కార్పొరేట్ ఆసుపత్రిలో అమలు చేయాలని, తదితర ప్రధాన డిమాండ్లతో ఈ మహా ధర్నా జరిగింది. ఈ ధర్నాలో సంఘం జిల్లా గౌరవాధ్యక్షులు శాస్త్రుల దత్తాద్రి రావు, అధ్యక్షులు కే. రామ్మోహన్‌రావు ప్రధాన కార్యదర్శి ఎస్. మదన్మోహన్ ఉపాధ్యక్షులు జార్జ్, భోజరావు, ప్రసాదరావు ,ఈవీఎల్ నారాయణ, అంధే సాయిలు, రాధా కిషన్ ఎల్ శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

విశ్వ కర్మలను అన్ని విధాల ఆదుకుంటా

బోధన్ ఎమ్మెల్యే సతీమణి అయేషా ఫాతిమా

నవతెలంగాణ-బోధన్‌టౌన్

విశ్వ కర్మలకు అన్ని విధాల ఆదుకుంటామని బోధన్ ఎమ్మెల్యే సతీమణి అయేషా ఫాతిమా అన్నారు. బోధన్ పట్టణం లోని విశ్వకర్మ సంఘం భవనంలో విశ్వబ్రాహ్మణ కమ్మరి వడ్రంగి ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. నియోజకవర్గం లోని కమ్మరి, వడ్రంగులకు అన్ని విధాల ఆదుకుంటామని, కులవృత్తులకు లక్ష రూపాయల సహాయం కూడా మొదటి విడుతలో నిరుపేద కమ్మరి, వడ్రంగులకు తప్పకుండ ఇస్తామని తెలిపారు. అలాగే ప్రభుతం నుండి వచ్చే అన్ని పథకాల్లో లబ్ది దారులకు ఎంపిక చేస్తామని, అలాగే వర్క్‌షాప్ గురించి కూడా ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్తామని చెప్పారు. అధైర్యపడకూడదని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో బోధన్ పట్టణ కమ్మరి, వడ్రంగి సంఘం అధ్యక్షులు వడ్ల సతీష్ కుమార్ చారి, ఎడపల్లి మండలం అధ్యక్షులు వడ్ల సూర్యకాంత్ చారి, రెంజల్ మండలం అధ్యక్షులు వడ్ల భోజేందర్ చారి, బోధన్ మండల అధ్యక్షులు వడ్ల లాలయ్య చారి పాల్గొన్నారు.

కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

నవతెలంగాణ-ముప్కాల్

మండలంలోని 10 మంది లబ్దిదారులకు కల్యాణ లక్ష్మీ చెక్కులను తహశీల్దార్ కార్యాలయంలో బుధవారం ఎంపీపీ సామ పద్మ-వెంకట్ రెడ్డి, జెడ్పిటిసి సభ్యులు బద్దం నర్సవ్వ-నర్సారెడ్డిల చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగిందని తహశీల్దార్ పి.శ్రీకాంత్ తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీపీ సామ పద్మ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ మండల కేంద్రంతో పాటు మండలంలోని వేంపల్లి, రెంజర్ల, వెంచిర్యాల గ్రామాలకు చెందిన లబ్దిదారులకు చెక్కులను అందజేశామని తెలిపారు. కార్యక్రమంలో రెంజర్ల సర్పంచ్ ఆకుల రాజారెడ్డి, వెంచిర్యాల్ సర్పంచ్ మట్ట సందీప్, ఎంపీటీసీ సభ్యులు పద్మ, మండల కో

కూలిన ప్రభుత్వ పాఠశాల ప్రహరీ


కూలిన ప్రహరీ

నవతెలంగాణ-ఆర్మూర్

మున్సిపల్ పరిధిలోని మామిడి పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రహరీ గోడ బుధవారం కూలిపోయింది. దీంతో పాములు ఇతర సంచార జీవులు పాఠశాల గదుల్లోకి వచ్చే అవకాశం ఉన్నవి.. సంబంధిత అధికారులు, నాయకులు వెంటనే చర్యలు తీసుకొని ప్రహరీని ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు.